డిజిటల్ న్యూస్ పేపర్

ఆదివారం 13, ఏప్రిల్ 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 13, ఏప్రిల్ 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



విజయవాడలో మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరావు కుమారుడు నిహార్ - నర్మదల నిశ్చితార్థానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

# 'దేశం' ఎటు పోతోంది బాసూ?!

- పార్టీ సిలబస్ మారడటంతో నేతల అయోమయం
- ఆ ఇద్దరి అపాయింట్‌మెంట్లు దక్కని వైచిత్రి
- మళ్లీ బాబు పొలిటికల్ గవర్నరెన్స్ మానేశారా?
- ప్రతిపక్షంలో ఉంటేనే రాజకీయం చేస్తారా?
- క్యాడర్ మనోభావాలు తెలుస్తున్నాయా? లేవా?
- తెలిసినా తమ నిర్ణయాలనే అమలుచేస్తున్నారా?
- జగన్ చెప్పులో కాలెందుకంటున్న తమ్ముళ్లు
- సోషల్‌మీడియా సైనికుల వేదన అరణ్యరోదనేనా?
- జీవీ రెడ్డి నుంచి తాజా చేబ్రోలు కిరణ్ అనుభవాలు చెబుతున్నదేంటి?
- మంచివారిగా ముద్రవేయించుకునే తాపత్రయమా?
- కిరణ్ వ్యవహారంలో కార్యకర్తలు ఓడి నాయకత్వం గెలిచిందా?
- నియోజకవర్గాల్లో గీత దాటుతున్న ఎమ్మెల్యేలు
- కార్యకర్తలను పట్టించుకోని మంత్రులు
- ఇక జెండా మోసిన కార్యకర్తలకు దిక్కెవరు?
- ఇలాగైతే రేపు పార్టీ జెండా మోసేదెవరు?
- కరుడుగట్టిన కార్యకర్తలు కాడికిందపారేస్తున్నారా?
- 'మహానాడు' ముందు టీడీపీ ప్రస్థానం మారుతుందా?

**కామెంట్**



(మార్తి సుబ్రహ్మణ్యం)

"నిన్నటితో టిడిపి కార్యకర్త అనేవాడు చచ్చిపోయాడు. కాదు కాదు చంపేశారు"

" ఇక నుంచి రాజకీయ పోస్టింగులకు సెలవు"

"అసలు జగన్‌ను చూస్తే మీకు భయమా? పోలీసులకు భయమా? బాబు గారూ.. పార్టీ ఆఫీసుపై దాడికి జోగి రమేష్ మళ్లీ దాడికి రెడీగా ఉన్నాడు. పార్టీ కోసం ప్రాణం ఇచ్చే వెయ్యిమందిని తయారుచేసుకోండి. వాళ్లకు అన్నీ మీరే సమకూర్చాలి. పార్టీ క్యాడర్ మనకెందుకను కుంటున్నారు. అంతా నిరాశ నిస్పృహ. ఇందుకా పార్టీని గెలిపించింది?"

" కిరణ్ అరెస్టు సిగ్గుచేటు. పైవాళ్లకి ఇవి వినపడదు. వాళ్ల పార్టీ. వాళ్లిష్టం"

" పేరు కోసం కార్యకర్తలను బలిచేస్తారా? ఈ పని జగన్ ప్రాణం పోయినా చేయడు కదా? కిరణ్‌కు– భారతిరెడ్డికి ఏం గొడవ ఉంటుంది? భువనేశ్వరిపై భారతి తన మనుషులతో వికృత పోస్టింగులు పెట్టించింది కాబట్టే కిరణ్ రియాక్టయ్యాడు. హిందీనటిని ఐపీఎస్‌లు నెలరోజుల చిత్రహింసలకు గురిచేస్తే అరెస్టు చేయరు. రఘురామకృష్ణరాజును వేధించిన సునీల్‌ను వదిలేస్తారు. రోజా, కొడాలి, సజ్జల–కొడుకు, చెవిరెడ్డి–అతడి కొడుకు, చీదిరి అప్పలరాజు, ద్వారంపూడి, పెద్దిరెడ్డి–అతడి కొడుకు, తమ్మినేని, శ్రీరెడ్డిని వదిలేసి.. హార్డ్‌కోర్ కార్యకర్త కిరణ్‌ను అరెస్టు చేస్తారా? ఇందుకేనా మీకు డబ్బులిచ్చి గెలిపించింది?"

" అసలు రెడ్‌బుక్ పేరుతో రెచ్చగొట్టింది మీరు. వాళ్లకు కనీవిని ఎరగనివిధంగా గుణపాఠం చెబుతామని రెచ్చగొట్టింది మీరు. లేకపోతే వైసీపీ వాళ్లపై ద్వేషం మాకెందుకు ఉంటుంది? తిట్టిన వాళు –తిట్టించుకున్నవాళ్లంతా బాగున్నారు. పార్టీ కోసం ఆవేశపడిన కార్యకర్త జైల్లో ఉన్నాడు. ఇప్పుడు అధికారంలోకి రాగానే మీరు మంచివాళ్లు. మేం చెడ్డవాళ్లమయ్యామా? అప్పుడు మీరు అలా రెచ్చగొట్టినందుకే కదా మేం జైలుపాలయ్యాం. అసలు కార్యకర్తలు ఏమనుకుంటున్నారో మీకు తెలుస్తోందా? లేక మేం మా పద్ధతి మార్చుకున్నాం కాబట్టి, ఎవరి మాట వినదలచుకోలేదన్న నిర్ణయానికి వచ్చారా? అందుకే జగన్ చెప్పులో కాలుపెట్టి నడుస్తున్నారా?"



"10 నెలల క్రితం వరకూ సోషల్‌మీడియాలో స్వచ్ఛందంగా రిస్కు తీసుకుని మరీ జగన్‌పై చెలరేగిన సైనికులు, ఇప్పుడు ఎందుకు అస్త్రసన్యాసం చేశారో మీకు అర్ధమవుతోందా? దాదాపు 40 శాతం కరుడుగట్టిన పార్టీ వాదులు కాడికిందపడేసి, పార్టీకి ఎందుకు దూరంగా ఉంటున్నారో గమనించారా?"

" జగన్ బినామీ కంపెనీ షిర్డిసాయి కంపెనీని ఇంకా ఎందుకు కొనసాగిస్తున్నారు? అంటే మీరు లాలూచీ పడుతున్నారని కార్యకర్తలకు అర్ధం కాదా? షిర్డిసాయి తప్ప వేరే కంపెనీలే లేవా? ఆ కంపెనీ జగన్ బినామీ అని మీరే కదా ఆరోపించారు. మరిప్పుడు దానినే కొనసాగిస్తున్నారంటే ఏమిటి అర్ధం. ఇట్లా ఒకటా? రెండా? అన్నీ జగన్ పాలసీలే కొనసాగిస్తున్నారు కదా? కార్యకర్తలకు ఏమీ తెలియదనకుకోవడం భ్రమ. ఇప్పటికైనా కార్యకర్తల కళ్లతో చూసి పాలించండి. అన్నగారు పెట్టిన పార్టీని పదికాలాలపాటు బతకనివ్వండి. మమ్మల్ని గర్వంగా తలెత్తుకునేలా చేయండి. కార్యకర్తల పండగ, పార్టీ ఆత్మవిశ్వాసవేదికయిన మహానాడుకు ముందే మారండి. టీడీపీనే పాలిస్తుందని నిరూపించుకోండి"

" జెండాలు మోసిన వాడి చమట వాసన చూశావా? నిద్రలేని రాత్రులు.. వాళ్ల మానసికవేదన మీకు తెలుసా? ప్రాణాలు పోగొట్టుకుంటే సానుభూతి మీడియా ముందు తప్ప వాళ్లకు ఒరిగింది ఏమిటి? మిమ్మల్ని తిట్టినవాళ్లు ఇప్పుడు మీ భుజాలమీదకెక్కారు. మీకోసం ప్రాణాలర్పించినవారు శత్రువులయ్యారు. పంచ్‌గాడికి, శ్రీరెడ్డికి ఏదైనా పదవులివ్వండి. ఎందుకంటే మీరు శాంతికాముకులు. గాంధీవారసులు"

" బాబు గారు, లోకేష్ గారూ ఓసారి ఆలోచించండి. దీనికి కారణం ఏబీఎన్, టీవీ5, సాక్షి, ఎన్టీవీ, టీవీ9 కాదా? రోజూ చర్చలపేరిట జనాలను రె చ్చగొట్టలేదా? వెంకటకృష్ణ నిన్న సన్నాయినొక్కులెందుకు? ఆరోజు భువనేశ్వరి మేడమ్‌ను నీచంగా మాట్లాడితే మీకళ్లవెంట కన్నీరు చూసి కదా కిరణ్‌లాంటి వాళ్లు రెచ్చిపోయింది? మిమ్మల్ని అన్యాయంగా జైల్లో పెట్టారనే కదా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు రోడ్డెక్కి లాఠీదెబ్బలు తింది? మరి ఆరోజే ఇది మా కుటుంబసమస్య అని చెబితే సరిపోయేది కదా? ఇప్పుడు మీరు జనం దృష్టిలో గొప్పవారు అనిపించుకునేందుకు కిరణ్‌లాంటి వాళ్లను అరెస్టు చేయించడం అన్యాయం సార్"

– వైఎస్ భారతీరెడ్డిపై పోస్టింగులు పెట్టిన కరుడుగట్టిన నిరుపేద టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్‌ను

మిగతా.. 2లో

## కేటీఆర్‌కు కళ్లు దొబ్బినయ్

- ఎంఐఎంను గెలిపిస్తే మీ పని ఖతం
- హిందూ సమాజమంతా ఏకమై మిమ్ముల్ని ఓడించడం తథ్యం
- ఎవరికి ఓటేయాలో మీ డివిజన్ ప్రజలను, ఫ్యామిలీని అడిగి నిర్ణయం తీసుకోండి
- రాజాసింగ్ బీజేపీ కట్టర్ కార్యకర్త
- మేమంతా ఒకటే... మా మధ్య విబేధాల్లేవ్
- రేషన్‌కు కేంద్రం పైసలు అక్కర్లేదని లేఖ రాసే దమ్ముందా?
- కేటీఆర్...హెచ్ సీయూ భూముల బ్రోకర్ ఎవరో, అవినీతిసహా ఆధారాలు బయటపెట్టే దమ్ములేదా?



- రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయిట్‌మెంట్ ఇవ్వడం లేదు
- రాహుల్ మెప్పుకోసమే మోదీపై సీఎం అడ్డగోలు ఆరోపణలు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై నిప్పులు చెరిగిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- ఎమ్మెల్సీ రాజాసింగ్ తో కలిసి ఆకాశ్ పురి హనుమాన్ టెంపుల్‌ను దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్:** "బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లరా... మీరు మళ్లీ వచ్చేసారి కార్పొరేటర్లుగా గెలవాలనుకుంటున్నారు కదా? మీకు ఓట్లేసి గెలిపించేది హిందువులే తప్ప అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం నేతలు కాదనే విషయాన్ని గుర్తుంచుకోండి. ఒకవేళ జీహెచ్ఎంసీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీరు ఎంఐఎం అభ్యర్థికి ఓటేస్తే... హిందు సమాజమంతా ఒక్కటై మిమ్ముల్ని

మిగతా.. 2లో



## 14న భూ భారతి ప్రారంభోత్సవం

- పైలెట్ ప్రాజెక్ట్‌గా మూడు మండలాలు
- ప్రతి మండలంలో అవగాహన సదస్సులు
- ప్రజల సలహాలు, సూచనలతో పోర్టల్ బలోపేతం..
- ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** భూ సమస్యల పరిష్కారం, లావాదేవీలకు సంబంధించిన సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా, వేగంగా అందబాటులో ఉండేలా భూ భారతి పోర్టల్ ఉంటుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. భూ భారతిని సోమవారం ప్రారంభించనున్న నేపథ్యంలో తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా పలు అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. భూ భారతి ప్రారంభోత్సవం అనంతరం తెలంగాణలోని మూడు మండలాలను పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసుకొని వాటిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజలకు, రైతులకు భూ భారతిపై అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. ఆయా సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చే సందేహాలను నివృత్తి చేయాలన్నారు.

అనంతరం రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. ప్రజలు, రైతులకు అర్థమయ్యేలా, సులభమైన భాషలో పోర్టల్ ఉండాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పోర్టల్ బలోపేతానికి ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు

మిగతా.. 5లో



## ఒంటిమిట్టను ఆధ్యాత్మిక గమ్యస్థానంగా మార్చేందుకు బృహత్తర ప్రణాళిక

- ఒంటిమిట్ట అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**ఒంటిమిట్ట:** కడప జిల్లా ఒంటిమిట్ట క్షేత్రంలో శ్రీ సీతారామ కళ్యాణం విజయవంతంగా నిర్వహించిన అనంతరం ఒంటిమిట్ట ఆలయ అభివృద్ధి, యాత్రికుల సౌకర్యాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు, ఈవో జె.శ్యామలరావు, కడప కలెక్టర్ శ్రీధర్ ఇతర అధికారులతో కలిసి సమీక్షించారు.

ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆలయాన్ని సందర్శించే యాత్రికుల సంఖ్య ఎక్కువగా ఉందని, పెరుగుతున్న యాత్రికుల సంఖ్యకు తగినవిధంగా సౌకర్యాలను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒంటిమిట్ట క్షేత్రం అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.


**ముఖ్యమంత్రివర్యుల సమీక్షలో ముఖ్యాంశాలు**

- తిరుపతి కాణిపాకం– తాళ్లపాక, గండికోట (నైట్ హాల్ట్) – ఒంటిమిట్ట మరియు శ్రీ కాళహస్తి,

మిగతా.. 2లో

## నువ్వు ఓట్ ఫర్ నోట్‌కు బ్రాండ్ అంబాసిడర్!

- రేవంత్ రెడ్డి పాలన ఆగం ఆగం... సగం.. సగం
- ఎగవేత రేవంత్ రెడ్డి బ్రాండ్ అంబాసిడర్
- అబద్దాల అంబాసిడర్ రేవంత్ రెడ్డి
- గుండెల్లో గుడి కట్టుకున్న జెండా గులాబీ జెండా
- మళ్ళీ కెసిఆర్ కావాలి... రావాలంటున్నారు
- ఎంత స్పీడ్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందో.. అంతే స్పీడ్‌గా పడిపోయింది
- సిద్దిపేట పట్టణ, చిన్నకోడూరు మండలం పార్టీ సమావేశం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట:** 14 ఏళ్ల పోరాటం... ఉద్యమ పంథా చరిత్ర ఉన్న గులాబీ జెండా కు పురుడు పోసిన గడ్డ సిద్దిపేట అని

మిగతా 5లో..

## నిలిచిన లావాదేవీలు!

- వినియోగదారుల గగ్గోలు
- సోషల్ మీడియాలో పోస్టులు




**న్యూఢిల్లీ:** ఫోన్ పే, పేటీఎం, గూగుల్ పే నిలిచిపోవడంతో యూపీఐ సేవలు యూజర్లు గగ్గోలు పెట్టారు. ఈ సంఘటన జరిగింది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)లో శనివారం టెక్నికల్ ప్రాబ్లం రావడంతో డిజిటల్ పేమెంట్స్ నిలిచిపోయాయి. భారతదేశంలో చాలా మంది వినియోగదారులు డిజిటల్ చెల్లింపులకు వీలుకావడం లేదని రిపోర్ట్ చేస్తున్నారు. పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే డిజిటల్ పేమెంట్ యాప్‌లు పనిచేయడం లేదని సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో

మిగతా 5లో..

## అత్యంత నిరుపేదలు.. అర్హులకే ఇళ్లు కేటాయించాలి..

- ఇందిరమ్మ కమిటీల అనుమతితోనే లబ్దిదారుల ఎంపిక
- అర్హుల జాబితాను మండల అధికారుల బృందం తనిఖీ చేయాలి
- ఇందిరమ్మ ఇళ్ల సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై తన నివాసంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. గ్రామ స్థాయిలో లబ్దిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు జాగ్రత్త వహించాలని.. అర్హులనే ఎంపిక చేయాలని సీఎం అన్నారు.

ఇందిరమ్మ కమిటీ తయారు చేసిన జాబితాను మండల అధికారులతో కూడిన (తహశీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్) బృందం క్షేత్ర స్థాయికి వెళ్లి తనిఖీ


మిగతా 2లో..

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 13, ఏప్రిల్ 2025 ||

## ప్రజలకు సకల శుభాలు కలగాలి
◆ సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి, మహానాడు:
హనుమజ్జయంతి సందర్భంగా తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు. అంజనీపుత్రుడైన హనుమంతుడి ఆశీర్వాదంతో ప్రజలకు సకల శుభాలు కలగాలని ప్రార్థిస్తున్నట్టు సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

రామ భక్తుడైన హనుమంతుడు మహా శక్తిమంతుడు. సకల జనుల సంక్షేమం కోసం రాముడు చేసిన ధర్మయుద్ధంలో హనుమంతుడి పాత్ర ఎంతో కీలకం. అలాంటి హనుమ మన జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు మరొక్క మారు హనుమజ్జయంతి శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.




## అత్యంత నిరుపేదలు..
# అర్హులకే ఇళ్లు కేటాయించాలి..

**మొదటి పేజీ తరువాయి..**
చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎవరైనా అనర్హులకు ఇల్లు దక్కినట్లయితే తక్షణమే దానిని ఇందిరమ్మ కమిటీకి తెలియజేసి ఆ స్థానంలో మరో అర్హునికి ఇల్లు మంజూరు చేయాలన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా దందాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. అనర్హులు ఎవరైనా ఇల్లు దక్కించుకొని నిర్మించుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం పాటు వారు పొందిన మొత్తాన్ని వసూలు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుకు మంజూరైన ఇంటికి అతని సౌలభ్యం ఆధారంగా అదనంగా 50 శాతం మేర నిర్మించుకునే అవకాశం కల్పించాలని సీఎం అన్నారు.

లబ్ధిదారుకు ఆర్థికపరమైన ఊరట లభించేందుకుగానూ సిమెంట్, స్టీల్ తక్కువ ధరలకు అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టను ఆధ్యాత్మిక గమ్యస్థానంగా
# మార్చేందుకు బృహత్తర ప్రణాళిక

**మొదటి పేజీ తరువాయి..**
సర్క్యూట్‌లను 2 రోజుల/3 రోజుల పర్యటనతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని టీటీడీ, టూరిజం శాఖకు ఆదేశం.

- ఒంటిమిట్ట చెరువును సుందరీకరించి, బోటింగ్ సౌకర్యంతో మధ్యలో జాంబవంతుని విగ్రహం ఏర్పాటు .
- టీటీడీ, దాతలు, ప్రయివేట్ ఆపరేటర్ల ద్వారా ఒంటిమిట్టలో వసతి మెరుగుకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశం. మిగిలిన ఆలయ పునరుద్ధరణ పనులన్నీ ASI సహాయంతో చేపట్టాలని సూచన.
- రామతీర్థం, లక్ష్మణ తీర్థం తీర్థాల యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తూ అభివృద్ధి.
- రామాయణం, హిందూత్వ విలువలను తెలిపే విధంగా పోతనగిరి పై శ్రీరామ ప్రాజెక్టు
- ఒంటిమిట్టలో భక్తులందరికీ నిత్యాన్నదానం ప్రారంభించేందుకు అన్నప్రసాద భవనం నిర్మాణం
- ఒంటిమిట్టను ఆధ్యాత్మిక క్షేత్రంగా ,మతపరమైన టూరిజం సర్క్యూట్‌లో భాగంగా చేయడానికి ఆలయం, పరిసర ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని మెరుగుపరచడానికి, యాత్రికుల సౌకర్యాలను మెరుగుపరచడానికి ఒక బృహత్తర ప్రణాళిక తయారు

## కేటీఆర్‌కు కళ్లు దొబ్బినయ్

**మొదటి పేజీ తరువాయి..**
ఓడించడం తథ్యం"అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అని పేర్కొన్నారు.

హిందూ ఏక్తా యాత్ర, హనుమాన్ జయంతి సందర్భంగటా హిందూ సమాజమంతా ఏ విధంగా ఏకమవుతుందో ఒక్కసారి గుర్తుంచుకుని ఓటేసే ముందు ఆలోచించుకోవాలని సూచించారు. ఓటేసే ముందు కార్పొరేటర్లంతా తమ తమ డివిజన్ ప్రజలతోపాటు కుటుంబ సభ్యుల మనోభావాలను తెలుసుకుని ఓటేయాలని కోరారు.

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కొద్దిసేపటి క్రితం గోషామహల్ నియోజకవర్గంలోని ఆకాశ్ పురి హనుమాన్ ఆలయానికి విచ్చేసిన బండి సంజయ్ కు స్థానిక ఎమ్మెల్యే రాజాసింగ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం రాజాసింగ్ తో కలిసి ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం రాజాసింగ్ తో కలిసి మీడియాతో మాట్లాడారు.

ఆకాశ్ పురి హనుమాన్ టెంపుల్ పవర్ ఫుల్ ఆలయం. గతంలో ఇక్కడికి వచ్చిన. ఇప్పుడు వచ్చిన. ఇక్కడికి వస్తే నా వెంట్రుకలు నిక్కబొడుస్తున్నాయి. హనుమాన్ జయంతి సందర్భంగా ఇక్కడికి రావడం జరిగింది. హిందూ సమాజ సంఘటిత శక్తిని ప్రదర్శించేలా చరిత్ర సృష్టించే రాజాసింగ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో గొప్ప ర్యాలీ నిర్వహించారు.


దేశవ్యాప్తంగా ఈరోజు పండుగ వాతావరణంలో హనుమాన్ ర్యాలీ నిర్వహిస్తారు. సంఘ విద్రోహ శక్తుల నుండి కాపాడే దైవం హనుమంతుడు. మీ అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు.

(బీజేపీ ఎంపీ అనే ఓ బ్రోకర్ ద్వారా హెచ్ సీయూ భూముల అమ్మేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ....)

**కేటీఆర్ కు నిజంగా దమ్ముంటే, ఆధారాలుంటే ఆ బ్రోకర్ ఎవరో బయటపెట్టొచ్చు కదా. దమ్ముంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వ అవినీతికి సంబంధించిన ఆధారాలు ఎందుకు బయటపెట్టలేదు? ఎందుకంటే రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ ఒక్కటే.(బండి సంజయ్ రక్షకుడన్న మాటలను మీడియా ప్రస్తావించగా...)**

కేటీఆర్‌కు కళ్లు దొబ్బినయ్. రేవంత్ రెడ్డి సర్కార్ పై పోరాడుతున్నది బీజేపీయే కదా? 6 గ్యారంటీలపై అడుగడుగునా నిలదీస్తోంది మేమే కదా? హెచ్ సీయూ భూములపై పోరాడి జైలుకు పోయింది మేమే కదా? అసెంబ్లీలో బీఆర్ఎస్ ఏనాడైనా 6 గ్యారంటీలపై కొట్లాడిందా? .. వాకౌట్ చేసిందా?... ప్రతిరోజు 6 గ్యారంటీల హామీల ఎగవేతపై కాంగ్రెస్ ను నిలదీస్తోంది నేనే. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు రూ.2500లు, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, 2 లక్షల ఉద్యోగాలపై నిరంతరం మాట్లాడింది, పోరాడింది బీజేపీయే.. కానీ మీరేనాడైనా పోరాడారా? అంతెందుకు హెచ్ సీయూ భూములపై పోరాడి జైలుకు పోయింది ఏబీవీపీ కార్యకర్తలే. మీరు ప్రెస్ మీట్లు పెట్టడం తప్ప పోరాడారా?

అయినా నేను అడుగుతున్నా... మీడియా వాళ్లను పట్టుకుని కేటీఆర్ "వాడెవడో పేపరోడు, వీడెవడో టీవోడు' ఆ బీజేపోడు అంటూ అడ్డగోలుగా మాట్లాడుతుంటే జర్నలిస్టులు స్పందించరా? కేటీఆర్ ను ప్రజలు ఓడగొట్టినా ఇంకా అహంకారం తగ్గలేదు. కేసీఆరే ఇంకా





అధికారంలో ఉన్నడని అనుకుంటున్నడేమో.. ఆయన అహంకారం దించుతం.

**('రేవంత్ రెడ్డి మోదీపై చేస్తున్న విమర్శలను మీడియా ప్రస్తావించగా...)**

రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ ఇవ్వలేదు. ఆయన మెప్పు పొందేందుకు మోదీపై ఇష్టానుసారం మాట్లాడుతున్నడు. కేసీఆర్ కూడా గతంలో ఇట్లనే మోదీపై అడ్డగోలుగా మాట్లాడితే ఏమైంది?... అభివృద్ధికి సహకరిస్తానని కేంద్రం చెప్పినా వినకుండా అన్యాయం చేసిండు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పంథాలో నడుస్తోంది. ఆ పార్టీకి కూడా ఆదే గతి పడుతుంది.

**(హెచ్ సీయూ భూములపై అడిగిన ప్రశ్నకు...)**

ఈ అంశం కోర్టులో ఉంది. ఈ భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మనీయబోం. కోర్టులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. రేషన్ బియ్యం కాంగ్రెస్ ఘనతేనని, సన్నబియ్యం ఇస్తోంది రేవంత్ ప్రభుత్వానిదేనని ఆ పార్టీ చెబుతోంది కదా? అని అడిగిన ప్రశ్నకు...

రేషన్ ద్వారా అమ్మే బియ్యంలో ఒక్క కిలోకు రూ.37లు ఇస్తోంది కేంద్రమే కదా? ఆ మాట సంబంధిత మంత్రి కూడా ఒప్పుకున్నారు కదా? మరి కాంగ్రెస్ బియ్యం ఎట్లా అయితయ్. కాంగ్రెస్ ఎన్ని చెప్పినా... రేషన్ షాపులో ఇచ్చేది మోదీ బియ్యమే తప్ప రేవంత్ రెడ్డి బియ్యం, ఉత్తమ్ బియ్యం, కాంగ్రెస్ బియ్యం అని చెప్పడం లేదు. ఎందుకంటే ప్రతి ఏటా వేల కోట్ల రూపాయలు బియ్యం కోసం కేంద్రం ఖర్చు చేస్తోంది.

ఒకవేళ రేషన్ బియ్యానికి సంబంధించి కేంద్ర నిధులు అక్కర్లేదని అనుకుంటే దమ్ముంటే కేంద్రానికి లేఖ రాయాలి. "మీ బియ్యం మాకు అవసరం లేదు. అందుకోసం కేంద్రం పైసలియ్యాల్సిన అవసరం లేదు. ఆ బియ్యానికి అయ్యే పైసలన్నీ మేమే భరిస్తాం. ఖర్చు పెడతాం" అని కేంద్రానికి లేఖ రాసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? సమాధానం చెప్పాలి.

**బీజేపీతో రాజాసింగ్ కు విబేధాలున్నాయంటూ వస్తున్న వార్తలపై అడిగిన ప్రశ్నకు....**

రాజాసింగ్ బీజేపీ సీనియర్ నేత. వరుసగా ఎమ్మెల్యేగా గెలుస్తున్న నాయకుడు. 2018లో మా ఏకైక ఎమ్మెల్యే. సమాజ ధర్మం, బీజేపీ సిద్ధాంతాల కోసం పనిచేసే కట్టర్ కార్యకర్త రాజాసింగ్. హిందుత్వం కోసం నిరంతరం పోరాడే నాయకుడు. ఆయనతో ఎలాంటి విబేధాల్లేవు. బీజేపీలో అందరం కలిసే ఉంటున్నాం.

**(బీజేపీని తెలంగాణలో అడుగుపెట్టనీయబోమంటూ సీఎం చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ...)**

ఇప్పటికే మేం తెలంగాణలో 50 శాతానికిపైగా ప్రాంతాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నాం. 3 ఎమ్మెల్సీలు మావే. ఎక్కడ ఎన్నికలు జరిగినా గెలుస్తోంది కూడా బీజేపీయే. కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ చేయడానికి అభ్యర్థులే దొరకడం లేదు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీలు అభ్యర్థులనే నిలబెట్టకపోవడమే నిదర్శం కదా? ఇంకా ఆయన అడుగుపెట్టనిచ్చేదేముంది?

జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఉన్న బలమేంది? గెలుస్తుందనే నమ్మకం ఉందా? అని అడిగిన ప్రశ్నకు....

మా బలమేందో ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే తేలిపోయింది. మాకు బలం ఉంది కాబట్టే మొన్న 2 ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచినం. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు బలం లేదు కాబట్టే పోటీ చేయడానికి కూడా అభ్యర్థులే దొరకడం లేదు. ఎవరికి బలముందో ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?

ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లను ఒకటే కోరుతున్నా....మీ గుండెపై చేయి వేసుకుని మీ కుటుంబ సభ్యులను అడగండి. ఎంఐఎం పార్టీకి ఓటేయమని అడగండి. మీరంతా మళ్లీ వచ్చేసారి కార్పొరేటర్లుగా గెలవాలనుకుంటున్నారు కదా? మరి మీకు హిందువుల ఓట్లు వద్దా? అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం నేతలు మిమ్ముల్ని గెలిపిస్తారనుకుంటున్నారా? లేక రేవంత్ రెడ్డి, కేటీఆర్ గెలిపిస్తారను కుంటున్నారా?

మిమ్ముల్ని గెలిపించేది హిందువులే కదా? ఒకవేళ పొరపాటున ఎంఐఎం అభ్యర్థికి ఓటేస్తే హిందు సమాజం క్షమించదు. హిందూ ఏక్తా యాత్ర, హనుమాన్ జయంతి, వినాయక చవితి సందర్భంగా హిందూ సమాజమంతా ఎట్లా ఏకమైతదో మీకు తెలుసు కదా? పొరపాటున మీరు ఎంఐఎంను గెలిపిస్తే హిందువులంతా ఒక్కటై మిమ్ముల్ని ఓడించడం తథ్యం. ఈ విషయాన్ని ఆలోచించండి ఎవరికి ఓటేయాలో నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నా...

# 'దేశం' ఎటు పోతోంది బాసూ?!

**మొదటి పేజీ తరువాయి..**
ముసుగేసి అరెస్టు చేసి జైలుకు పంపించిన తర్వాత.. సోషల్‌మీడియా వేదికగా పసుపు సైనికులు కురిపిస్తున్న నిప్పుల వర్షమిది.

యుగపురుషుడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం కార్యకర్తల పండగ.. పార్టీ ఆత్మవిశ్వాసానికి వేదికయిన 'మహానాడు'కు నెలరోజుల ముందు జరిగిన ఈ పరిణామం పార్టీని కుదిపేస్తోంది. 'పాము తన పిల్లలను తానే తిన్నట్లు' అంటూ, కిరణ్ అరెస్టును పోల్చుతున్న పసుపు సైనికుల ఆగ్రహాగ్ని.. నాయకత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

ఇది కొద్దిరోజుల క్రితం జీవీరెడ్డి రాజీనామాకు పదింతలకు మించిన స్పందన స్వరంతో, తమ్ముళ్లు నాయకత్వం తీరుపై చిందులుతొక్కుతున్నారు. 'దీనికోసమేనా పార్టీని అధికారంలోకి తెచ్చింది'? అంటూ అగ్గిరాముళ్లవుతున్నారు. ఎన్నికల తర్వాత మారిన పార్టీ విధానాలు.. కొత్తగా వచ్చిన నాయకత్వ సిలబస్.. 'డబుల్ కార్పొరేటీకరణ'.. అవసరార్ధ రాజకీయాలను తూర్పారపడుతున్నారు. దీనికి గుంటూరు కార్యకర్త చేబ్రోలు కిరణ్ అరెస్టు కేంద్రబిందువుగా మారింది.చేబ్రోలు కిరణ్ అనే కార్యకర్త వైఎస్ భారతీరెడ్డిపై అభ్యంతరకర పోస్టింగులు పెడితే, పోలీసులు వాయువేగంతో అతగాడి సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా రంగంలోకి దిగి, అరెస్టు చేసి ముసుగువేసి మరీ జైలుకు పంపించారు. మంచిదే. పోలీసుల దూకుడు మెచ్చదగిందే. చట్టపరంగా కూడా అందులో తప్పేమీలేదు. ఇప్పటివరకూ వల్లభనేని వంశీ, పోసాని మురళీకృష్ణను వివిధ సెక్షన్లకు సంబంధించి అరెస్టు చేసినప్పుడు.. తాజాగా మాజీ ఎంపి 'జిప్పుల వీరుడు' గోరంట్ల మాధవ్‌ను అరెస్టు చేసినప్పుడు, పోలీసులు ఇదే పద్ధతి ఎందుకు పాటించలేదు? వారికి ముసుగువేసి మీడియా ముందు ఎందుకు ప్రవేశపెట్టలేదు? అంటే వారంతా ధనవంతులు, కిరణ్ అనే సామాన్య కార్యకర్త పేదవాడనా? ఇవీ ఇప్పుడు తమ్ముళ్లు చూపుడువేలితో సంధిస్తున్న ప్రశ్నలు.

యుగాలు-తరాలు మారిన తర్వాత, దానికి అనుగుణంగా వెళ్లటం ఎవరికయినా అనివార్యం. అది వ్యక్తులకయినా, వ్యవస్థలకయినా! అవసరాలకు తగ్గట్లు ఏదైనా మార్చుకోవచ్చు. కానీ పార్టీలు రాజకీయాలు మార్చుకోకూడదు. ఎందుకంటే అదొక సిద్ధాంతం. ఎన్టీఆర్ చెప్పింది అదే. పదవులు వస్తుంటాయి. పోతుంటాయి. కానీ సిద్ధాంతం-నమ్మకం అనేవి, పార్టీలకు ప్రాణంతో సమానం. వాటి ప్రాతిపదికగానే కార్యకర్తలు-నాయకులు కొనసాగుతుంటారు.

ఇలాంటి పునాది ఉన్న పార్టీలే చిరకాలం మనుగడ సాగిస్తాయి. ఎప్పుడైతే వీటినుంచి తమ పార్టీ దూరం జరుగుతోందని కార్యకర్తలు భావిస్తారో, అప్పటినుంచే ఆ పార్టీ కష్టాల్లో పడుతుంది. అది నైతికంగా నయినా, రాజకీయంగానయినా! ఇందుకు టీడీపీ సహా ఓ ఒక్క పార్టీ మినహాయింపు కాదు. తెలుగు రాజకీయాల్లో సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉంటున్న తెలుగుదేశం పార్టీ అయినా, 25 ఏళ్ల క్రితం పుట్టిన బీఆర్ఎస్ అయినా ఒక సిద్ధాంతం-నినాదంతో పుట్టి, ఈ స్థితికి వచ్చినవే. ఈ రెండూ మాస్ పార్టీలు. కార్యకర్తల పునాదులు బలంగా ఉన్న పార్టీలు. వాటికి వాళ్లే బలం-బలహీనత!

ఈ రెండు ప్రాంతీయ పార్టీలను మింగేసి, ఆ స్థానం ఆక్రమించాలని బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. కారణం ఆ పార్టీల కోసం ప్రాణాలర్పించే కార్యకర్తలు. వాళ్లే ఆ పార్టీలకు రక్ష, భిక్ష. తమ మనోభావాలకు వ్యతిరేకంగా జరిగే ఏ పరిణామాలనూ వారు సహించ లేరు. భరించలేరు. వాటిని ధైర్యంగా ప్రశ్నిస్తారు. అవసరమైతే నాయకత్వాన్నే మార్చేస్తారు. అందుకే టీడీపీకి సంబంధించి.. పార్టీ స్థాపించిన ఎన్టీఆర్ స్థానంలో చంద్రబాబు వచ్చారు.

రాజకీయాల్లో గౌరవం-ఆత్మగౌరవం చాలా ముఖ్యం. నాయకులు దానిని ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమిస్తారు. అందుకు విరుద్ధంగా జరిగితే అక్కడ ఒక్క నిమిషం కూడా ఉండరు. అది చివరాఖరకు తిరుగుబాటుకు దారితీస్తుంది. అందుకు సంఖ్యాబలం, ధనబలం అవసరం లేదు. ఒక్క పరిణామం చాలు. మొత్తం రాజకీయాన్ని మార్చడానికి! అప్పుడు ఈ పదవులు, పీఏలు, పీఎస్‌లు, ఓఎస్డీ, సెక్యూరిటీ దర్పాలు ఏమీ ఉండవు. నేలవిడిచి సాము చేస్తే వచ్చే కష్టాలివి!

బీజేపీ, వైసీపీ, జనసేనలా ఉండదు టీడీపీ కార్యకర్తల వ్యవహారం. పార్టీ కోసం ప్రాణాలకు తెగించేవారి సంఖ్యకు లెక్కలేని పార్టీ అది. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పటి నుంచి.. ఇప్పుడు లోకేష్ చేతికి పరోక్ష పగ్గాలు వచ్చే వరకూ, వేలాదిమంది కార్యకర్తలు కాంగ్రెస్, వైసీపీ ప్రత్యర్థుల చేతిలో నేలకొరిగారు. వేలాదిమందిపై కేసులు బనాయించారు. మరెన్నో వేలమంది ఆస్తులు పోగొట్టుకుని, బికారులయ్యారు. అయినా ఎదురొడ్డి నిలబడుతున్నారే తప్ప, పార్టీ మారిన దాఖలాలు కనిపించవు. కానీ వారిని చంపించి, వేధించిన నాయకులే, ఆనక టీడీపీలో ఎమ్మెల్యేలు-మంత్రుల అవతారమెత్తుతున్న వైచిత్రి.

అయినా పార్టీని సొంతం చేసుకున్న చరిత్ర టీడీపీ కార్యకర్తది. అలాంటి పోరాటపటిమ ఉన్న కార్యకర్త రెక్కల కష్టం, కేసులకు వెరవక జగన్‌తో యుద్ధం చేసిన వేలాదిమంది సోషల్‌మీడియా సైనికులు, పార్టీకి ఆర్థికవనరుల మందుగుండు సామాగ్రిని సమకూర్చిన ఎన్ఆర్ఐ వీరాభిమానుల దన్నుతోనే, టీడీపీ గద్దెనెక్కిందన్నది నిష్ఠుర నిజం.

సూటిగా చెప్పాలంటే..జగన్‌పై విపరీతమైన వ్యతిరేకత.. చంద్రబాబు అరెస్టు, ఓట్లు చీలని కూటమి ఏర్పాటు, ఉద్యోగుల వ్యతిరేకత ఆ అపూర్వ విజయానికి దోహదపడిందనేది మనం మనుషులం అన్నంత నిజం. కానీ దానిని ఎవరికి వారు తమకు అనుకూలంగా మలచుకున్నా.. ఆ విజయం జగన్‌ను మూకుమ్మడిగా తిరస్కరించిన ప్రజలదే!

టీడీపీని గద్దెనెక్కించేందుకు రోడ్డెక్కి , వైసీపీతో తొడగొట్టి సవాల్ చేసి.. సర్వం నష్టపోయిన సగటు కార్యకర్త, ఇప్పటి పాలన చూసి పెదవి విరుస్తున్నాడు. చంద్రబాబు- లోకేష్‌ను కలవలేని కొత్త అపాయింటుమెంట్ వ్యవస్థలు.. పీఏ-పీఆర్ఓల దయాధర్మాల నయా జమానాపై రెప్పలు ఎగరే స్తున్నాడు. కొత్తగా పార్టీ ఆఫీసులో నాయకులను కలిసే స్వేచ్ఛపై ఆంక్షలు విధించడాన్ని భరించలేకపోతున్నాడు.

ఏడాది నుంచి సమూలంగా మారిన సిలబస్‌ను, సీనియర్లు సైతం అర్ధం చేసుకోలేక అయోమయంలో ఉన్నారు. బాబు హయాంలో పడిన కార్పొరేట్ అడుగు, ఇప్పుడు 'డబుల్ కార్పొరేట్' అవడం సగటు కార్యకర్తకు నచ్చడం లేదు. ఫలితంగా 'టీడీపీ నాపార్టీ' అనుకునే కార్యకర్త కనుమరుగవుతున్నాడు. ఇది మనం మనుషులం అన్నంత నిజం!

పార్టీ అధినేత చంద్రబాబు ప్రతిపక్షంలో ఉంటేనే రాజకీయం చేస్తారు. అధికారంలో ఉంటే రాజకీయం మర్చిపోతారన్న అపప్రథకు ఇప్పటికీ తెరదించలేకపోతున్నారన్నది తమ్ముళ్ల ఆవేదన. విపక్షంలో ఉంటే కార్యకర్తలే ప్రాణం. అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాభివృద్ధిలో పడి కార్యకర్తలను విస్మరించామని చెప్పడం.. అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలకే పెద్దపీట అని హామీలివ్వడం.. అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ యధావిధిగా సీఈఓ అవతారమెత్తడాన్ని సగటు కార్యకర్త జీర్ణించుకోలేకపోతున్నాడు.

ఇప్పుడు పేరుకు మాది పొలిటికల్ గవర్నరెన్స్ అని చెప్పడమే తప్ప, అది ఆచరణలో అమలయిన సందర్భం ఒక్కటి కూడా లేదన్నది వారి ఆవేదన. తనను వైసీపీ నేతలు హత్య చేస్తారని అనంతపురం జిల్లాకు చెందిన ఓ కార్యకర్త వీడియో రిలీజు చేసినా ఎవరూ ఖాతరు చేయలేదు. చివరకు ఆ కార్యకర్త అదే వైసీపీ నేత చేతిలో నిహతుడయ్యాడు. పార్టీ కోసం ప్రాణాలర్పించే చేబ్రోలు కిరణ్ లాంటి నిఖార్సయిన కార్యకర్తను అరెస్టు చేశారు. ఇలాంటి చేదు అనుభవాలు రాస్తే రామాయణం. చెబితే మహా భారతం. ఏతావతా ఇవన్నీ పార్టీని నమ్ముకుని, ప్రాణాలర్పించే సైనికుల ఆత్మస్థైర్యం దెబ్బతిని, కాడికిందపడేసేందుకు కారణ మవుతాయన్నది నిష్ఠుర నిజం.


జగన్ హయాంలో మంచి పోస్టింగులు అనుభవించి.. టీడీపీని వేధించిన అధికారులకు మళ్లీ రెడ్ కార్పెట్ వేయడం, వాళ్లనే సీఎంఓ, మంత్రుల పేషీల్లో పెట్టుకోవడం, వైసీపీ హయాంలో అన్నీ తామై వ్యవహరించిన మేఘా, షిర్డిసాయి ఎలక్ట్రికల్‌కు తిరిగి పట్టం కట్టడం, గత సర్కారులో పనులు చేసిన కాంట్రాక్టర్లకే వాటిని అప్పచెప్పడం, ఆ పార్టీ నాయకులు చేసిన కాంట్రాక్టులకు బిల్లులు చెల్లించడం, జగన్ హయాంలో దోపిడీ చేసిన అధికారులను విచారణ పేరిట హడావిడి చేసి, తర్వాత వారిని వదిలేయడం, బాబు కుటుంబాన్ని దారుణంగా విమర్శించి.. చివరకు ఆయన ఇంటిపై దాడికెళ్లిన వారిని, ఏసుప్రభువు సైతం ఈర్ష్యపడే స్థాయిలో క్షమించేయడం వంటి చర్యలు.. 'ఇకపై పార్టీ జెండా మోయకూడదన్న భావన' కలిగించేందుకు కారణమవుతున్నాయి.

ఇప్పుడు సోషల్‌మీడియా సైనికులు సంధిస్తున్న పోస్టులే అందుకు నిలువెత్తు నిదర్శనం. బహుశా నిజాలు చెబుతున్న సోషల్‌మీడియా సైనికులను పట్టించుకోకూడదని, నాయకత్వం నిర్ణయించుకోవచ్చు. తాము ఎంచుకున్న అజెండా ప్రకారమే వెళ్లాలని భావించవచ్చు. కానీ సోషల్‌మీడియా సైనికుల పాత్ర ఏమిటన్నది మాత్రం మర్చిపోతే, నష్టం నాయకత్వానికే. బహుశా.. కార్యకర్తలకు ఎంత అసంతృప్తి ఉన్నా, వారు జగన్‌కు మేలు చేసే నిర్ణయాలు తీసుకోరు కాబట్టి, తాము ఏం చేసినా ఫర్వాలేదన్న ధీమా కూడా నాయకత్వ వైఖరికి ఒక కారణం కావచ్చు.

కానీ ఆత్మగౌరవాన్ని మించిన ఆయుధం మరొకటి ఉండదన్నది విస్మరించకూడదు. తమకు నష్టం జరుగుతుంటే దానిని కొనసాగించేందుకు ఎవరూ ఇష్టపడరన్నది మరో ప్రమాదకరమైన ఆలోచన. ఇది కార్యకర్తల మనసుకు తాకితే ఎవరికి నష్టమో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదన్నది కార్యకర్తల ఉవాచ.దపార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిదినెలలు దాటుతోంది. ఇప్పటిదాకా నామినేటెడ్ పదవుల ప్రక్రియ పూర్తి కాలేదు. చిన్న చిన్న దేవాలయ కమిటీలు కూడా పూర్తి చేసుకోలేని దుస్థితి. నిజానికి టీడీపీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ ఇదే తంతు. అదే జగన్ వచ్చీ రాగానే ఎన్ని వేల మందికి పదవులిచ్చారు? ఇవ్వాలన్న మనసు, ఇచ్చే గుణం, న మ్మినవారికి న్యాయం చేయాలనే విశాల హృదయం ఇవన్నీ వైఎస్-జగన్‌కు ఉన్నాయి. అవి మన పార్టీలో ఏవీ? అన్న ప్రశ్నలు ఇంకా వినిపించడమే విచారకరం.

నిజానికి ఈ విషయంలో పార్టీ నాయకత్వం పాత పద్ధతులు పాటించకపోవడమే ఆశ్చర్యం. నియోజకవర్గ,జిల్లా స్థాయి పదవులను స్థానికంగా, జిల్లా-నియోజకవర్గ నాయకత్వ అభీష్టానికే వదిలేసేవారు. రాష్ట్రస్థాయి పదవులకు సిఫార్సులు కూడా జిల్లా నాయకత్వాల నుంచి వెళ్లేవి.రాజకీయాల్లో వికేంద్రీకరణ వల్ల వచ్చే లాభాలివి. కానీ ఇప్పుడు అధికారమంతా ఒక్కచోటే కేంద్రీకృతమైనందున, జరుగుతున్న నష్టమిది.

మహానాడు కార్యకర్తల పండుగ. వారి ఆత్మగౌరవానికి అదో మహా వేది . పార్టీ జెండాను భుజం పుండ్లుపడేలా మోసిన కార్యకర్త త్యాగాలు, ఆత్మార్పణ, పోరాటాల స్మృతిచిహ్నం. ఇలాంటి చారిత్రాత్మక సందర్భం.. పార్టీ నాయకత్వ వైఖరి మార్పునకు వేదిక కావాలన్నది, లక్షలాది మంది పసుపుసైనికుల మనోగతం. మరి నాయకత్వ వైఖరి మారుతుందా? కార్యకర్తలే నాయకత్వ ఆలోచనలకు అనుగుణంగా మారాలా? చూడాలి!



డిజిటల్ న్యూస్ పేపర్


ఆదివారం 13, ఏప్రిల్ 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

## 17 సంస్థలు..
## రూ.31,167 కోట్ల పెట్టుబడులు..
## 32,633 మందికి ఉద్యోగాలు



### 5వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన పెట్టుబడులు :

| కంపెనీ పేరు | ప్రదేశం | పెట్టుబడి | ఉద్యోగాలు |
|---|---|---|---|
| మా మహామాయ ఇండస్ట్రీస్ లిమిటెడ్ | విజయనగరం | రూ.2,063 కోట్లు | 1,000 |
| ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ | నాయుడుపేట | రూ.4,200 కోట్లు | 1,500 |
| ఎల్జీ వెండర్స్ | శ్రీసిటీ | రూ. 839 కోట్లు | 692 |
| ప్రొటీరియల్ లిమిటెడ్ | శ్రీసిటీ | రూ. 1,055 కోట్లు | 515 |
| స్నేహ ఫార్మ్స్ ప్రై. లి | - | రూ.459 కోట్లు | 559 |
| పెట్రా సిలికాన్ ప్రై. లి | శ్రీ సత్యసాయి | రూ.585 కోట్లు | 477 |
| డిక్సాన్ టెక్నాలజీస్ | తిరుపతి, కడప | - | - |
| అవిశా ఫుడ్స్ అడ్ ఫ్యూయల్స్ | కృష్ణా జిల్లా | రూ.500 కోట్లు | 500 |
| రామ్ కో సిమెంట్స్ | నంద్యాల | రూ.478 కోట్లు | 550 |
| హెచ్ఎఫ్‌సీఎల్ & ఎంఎండబ్ల్యుఎల్ | శ్రీ సత్యసాయి | రూ.1,198 కోట్లు | 870 |
| టాప్‌స్టోన్ మెటల్స్, అలాయ్స్ ఇండియా | శ్రీకాకుళం | రూ. 32 కోట్లు | 200 |
| టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ | విశాఖపట్నం | రూ.1,370 కోట్లు | 12,000 |
| ఉర్సా క్లస్టర్స్ ప్రై. లి | విశాఖపట్నం | రూ.5,728 కోట్లు | 2,500 |
| జేఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీ లిమిటెడ్ | కర్నూలు | రూ. 660 కోట్లు | 110 |
| రెన్యూ విక్రమ్ శక్తి ప్రై. లి | అనంతపురం | రూ.3,000 కోట్లు | 1,860 |
| చింతా గ్రీన్ ఎనర్జీ ప్రై. లి | తిరుపతి | రూ.2,450 కోట్లు | 2,400 |
| చింతా గ్రీన్ ఎనర్జీ ప్రై. లి | శ్రీ సత్యసాయి | రూ.7,000 కోట్లు | 6,900 |

03

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 13, ఏప్రిల్ 2025

## కొత్త బంగారు'లోకం'

(భూమా బాబు)

పదయ్యాక కాలేజీ అంటేనే ఒక ఉత్సాహం. రెక్కలు వచ్చిన ఒక కొత్త బంగారు లోకం & స్వేచ్ఛ.

కానీ నేటి పోటీ ప్రపంచంలో అదే కీలకం. ఇంటివద్ద వుంటే పాడైపోతారు అని ప్రభుత్వ కాలేజీలు వద్దనుకొని తాహతుకు మించి ఖర్చు పెట్టి కార్పొరేట్ కాలేజీలో చదివిస్తున్నారు.

లోకేష్ రాగానే సంస్కరణలు తెచ్చాడు. ఏడాదిలోనే ప్రభుత్వ కాలేజీలు అనూహ్య ఫలితాలు సాధించాయి.

మొదట సంస్కరణల గురించి :
సకాలంలో పుస్తకాలు ఫ్రీ,
భోజనం టేస్టీ!
ప్రమోషన్లతో ప్రిన్సిపాల్ కి హుషారు,పర్యవేక్షణ జోరు!
9 టు 5 చదువులు, విజయమే లక్ష్యం!
100 రోజుల్లో విజయం, చివరిలో రివిజన్
%PTMతో మమేకం, ప్రోగ్రెస్ కార్డులతో గమ్యం!
వాట్సాప్‌తో అనుసంధానం, తల్లిదండ్రులకు తెలిసేలా!
కేర్‌టేకర్ అండ, చదువు పండగలా!

**ఫలితం :**

రికార్డు విజయాలు! ప్రభుత్వ జూనియర్ కళాశాలల సత్తా!

ఇంటర్ మొదటి సంవత్సరం: గత 10 ఏళ్లలో రెండో అత్యధిక ఉత్తీర్ణత – 47%!

ఇంటర్ రెండో సంవత్సరం: గత 10 ఏళ్లలో అత్యధిక ఉత్తీర్ణత – 69%!




ఒకేషనల్‌లోనూ తిరుగులేని రికార్డులు!

ప్రభుత్వ సంస్కరణలతో విద్యార్థుల భవిష్యత్తులో కొత్త వెలుగులు.

కొత్త బంగారులోకం లక్ష్యాలకు లోకేష్ మార్క్ సంస్కరణలు. ప్రభుత్వ కాలేజీలలో నిజమైన విద్యా విప్లవం మొదలైంది.

## కమలాపురం ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల భారీ షాక్

- మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాలలో అందరు ఫైయిల్
- రెండవ సంవత్సరంలో కేవలం ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణత

కమలాపురం: ఇంటర్ ఫలితాలతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల్లో ఆనందోత్సాహం నెలకొంది. మొత్తం 10,17,102 మంది విద్యార్థులు ఈసారి పరీక్షలకు హాజరయ్యారు.

ఈ సంవత్సరం మొదటి సంవత్సరం విద్యార్థులకు 70% ఉత్తీర్ణత శాతం, రెండో సంవత్సరం విద్యార్థులకు 83% ఉత్తీర్ణత శాతం నమోదు కావడం గర్వకారణంగా మారింది.

వైఎస్ఆర్ కడప జిల్లా కమలాపురం ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఫలితాలు విద్యార్థులు, తల్లిదండ్రులను షాక్ కు గురి చేశాయి. ఈ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రాసిన 33 మంది విద్యార్థులంతా ఫెయిల్ కావడం, రెండవ సంవత్సరం పరీక్షలు రాసిన 14 మందిలో కేవలం ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణత సాధించడమే ఇందుకు కారణం ఏది ఏమైనప్పటికి గతంలో కంటే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువగా ఉండడం సంతోష దగ్గ విషయం.

## బీజేపీ జోకర్, పొలిటికల్ బ్రోకర్ అరవింద్

- నిజామాబాద్ జిల్లాకు పట్టిన శని, అవినీతి గని
- అబద్దాలకు అరవింద్ నిలువెత్తు అద్దం
- ధర్మపురి కుటుంబమే పెద్ద యమపురి
- రేవంత్ రెడ్డి మౌత్ స్పీకర్ గా అరవింద్
- అరవింద్‌ది అవినీతి ఫ్యామిలీ
- కేసీఆర్ ఫ్యామిలీ జోలికొస్తే నాలుక చీరేస్తాం
- బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కౌంటర్

హైదరాబాద్:నిజామాబాద్ ఎంపీ అరవింద్ పెద్ద రాబందు అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. అరవింద్ నిజామాబాద్ జిల్లాకు పట్టిన శని అని , పెద్ద అవినీతి గని అని ఆయన శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. అబద్దాలకు అరవింద్ నిలువెత్తు అద్దమని

బీజేపీ జోకర్, పొలిటికల్ బ్రోకర్ అని, పదవుల కోసం రంగులు మార్చే ఊసరవెల్లి అని ఆయన అన్నారు.

ఎంపీగా నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి నయాపైస తెచ్చావా? అని నిలదీశారు. పసుపు బోర్డు ఎక్కడుందో చెప్పాలని, నేమ్ ప్లేట్ నిజామాబాద్ లో, పసుపు బోర్డు ఆఫీస్ ఢిల్లీలో ఉందని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. అరవింద్ రైతు ద్రోహి అని, ధర్మపురి కుటుంబమే పెద్ద యమపురి అని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణ ఉద్యమంలో అరవింద్ కుటుంబం ఎక్కడుంది?. ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి డబ్బులు దండుకుంటూ సీమాంధ్రుల పంచన చేరి తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోయిన చరిత్ర డీఎస్ కుటుంబాని దన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మౌత్ స్పీకర్ గా మారిన అరవింద్ పదేపదే కేసీఆర్ ఫార్మ్ హౌస్ గురించి మాట్లాడటం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.

అరవింద్‌కు దుబాయిలో అసాంఘిక కార్యకలాపాలకు నెలవైన ఒక గెస్ట్ హౌస్ ఉన్న విషయాన్ని మర్చి పోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఒక్క రోజయినా బీజేపీ నాయకులు పోరాడారా? అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు.

కేసీఆర్ ఫ్యామిలీని విమర్శించే స్థాయా నీది?. కేసీఆర్ ది ఉద్యమ కుటుంబం. అరవింద్ ది అవినీతి ఫ్యామిలీ. కేసీఆర్, కేటీఆర్, కవిత కాలిగోటికి సరిపోరు. కేసీఆర్ ను తెలంగాణ తెచ్చిన మనిషి అని కూడా చూడకుండా, ఆయన వయసుకు గౌరవం ఇవ్వకుండా బీజేపీ నేతలు అసభ్యంగా మాట్లాడుతున్నారు.

గల్లీ లీడర్ల కన్నా అధ్వాన్నంగా తప్పుడు కూతలు కూస్తున్నారు. ఎంపీ అరవింద్ గడ్డి తింటున్నాడా?, అన్నం తింటున్నాడా?. కేసీఆర్ ఫ్యామిలీపై ఎందుకు విషం కక్కుతున్నావు ? తెలంగాణ తెచ్చినందుకా ?తెలంగాణను అన్ని విధాల అభివృద్ధి చేసినందుకు కేసీఆర్ ను తిడుతున్నావా?

కేసీఆర్ మీద భాష ఇలాగే కొనసాగితే నిజామాబాద్ జిల్లా ప్రజలే అరవింద్ నాలుక చీరేస్తారు. అరవింద్ వి లంగా లఫంగి ,బట్టెబాజ్




మాటలు కావా?. బీజేపీ నేతలు అసభ్య పదజాలంతో ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు.

తిట్లతో ప్రజల దృష్టి ని మళ్ళించ లేరన్నారు. హెచ్ సీ యూ భూముల వ్యవహారంలో బీజేపీ ఎంపీ పాత్రపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పల్లకి మోస్తున్న బీజేపీ ఎంపీ లు ఒక్కనాడైనా తెలంగాణ కోసం ఢిల్లీలో గళమెత్త లేదన్నారు. రైతు బంధు ఇవ్వనందుకు, రుణమాఫీ పూర్తి చేయనందుకు, హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చినప్పుడు, నీళ్లయ్య కుండా పంటలు ఎండిబెట్టినప్పుడు, యూనివర్సిటీ అటవీ భూములను విధ్వంసం చేసినప్పుడు స్పందించని రాష్ట్ర బీజేపీ నేతలు ప్రజాపాలన పేరుతో జరుగుతున్న ఆటవిక పాలనపైన, ఏ ఒక్క సమస్యపైన నిలదీయకపోగా రేవంత్ రెడ్డికి ఆప్త మిత్రుల్లా వ్యవహరిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు

తెలంగాణ ప్రాజెక్టులను కేఆర్ ఎంబీ స్వాధీనం చేసుకున్నప్పుడు, బడ్జెట్లో తెలంగాణకు రూపాయి ఇవ్వకుండా మొండి చేయి చూపినప్పుడు ఎనిమిది బీజేపీ ఎంపీలు ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ బీజేపీ రెండు జాతీయ పార్టీలు తెలంగాణ వ్యతిరేకులేనని, ఆ పార్టీలకు తెలంగాణ సోయి లేదని ఆయన అన్నారు. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణకు, తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం నిరంతరం కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

## సిటీ మధ్యలో ఎక్కడైనా ఏనుగులు ఉంటాయా?

- బట్ట కాల్చి మాపై వేస్తున్నారు
- మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో హైదరాబాద్ తో పాటు రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. అభివృద్ధిని అడ్డుకోవాలనే దురుద్దేశంతోనే మాపై దుష్ప్రచారం చేస్తున్నారు. బట్ట కాల్చి మాపై వేస్తున్నారు. భావి తరాల కోసం, నగర ప్రజల కోసమే మూసీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాం.

సిటీ మధ్యలో ఎక్కడైనా ఏనుగులు ఉంటాయా? కృత్రిమ మేధ సాయంతో అక్కడ నెమళ్లు, జంతువులు ఉన్నట్లు అందర్నీ తప్పుదోవ పట్టించారు. వైజాగ్ లో ఒకరి ఇంటి ముందు వచ్చిన జింకను ఇక్కడ హెచ్ సీయూ నుంచి వచ్చినట్లు చూపించారు. ఇంతకంటే దౌర్భాగ్యం ఇంకేమైనా ఉంటుందా? కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలు ప్రభుత్వ భూములని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది.

తెలంగాణకు పరిశ్రమలు రావొద్దు. మన యువతకు ఉద్యోగాలు రావొద్దనే దురుద్దేశంతోనే బీఆర్ఎస్, బీజేపీ నాయకుల తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు.. రూ.5200 కోట్ల భూమిని రూ.30,000కోట్ల భూమిగా చూపించారంటూ కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఒక పదేళ్లు మంత్రిగా పని చేసిన వ్యక్తి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి.

ఆర్బీఐ, సెబీ తదితర సంబంధిత అధీకృత సంస్థల నిబంధనలకు అనుగుణంగా నే బాండ్స్ ద్వారా రూ.10వేల కోట్లు సేకరించాం. ఐసీఐసీఐ బ్యాంక్ నుంచి మేం లోన్ తీసుకోలేదు. అది కేవలం మర్చంట్ బ్యాంక్ గా మాత్రమే వ్యవహరించింది.రూ.10 వేల కోట్ల కుంభకోణం జరిగిందంటూ ఆరోపణలు చేస్తున్న మంత్రి కేటీఆర్ ఎందుకు ఆధారాలు చూపించడం లేదు. 37 సంస్థలు tgiic బాండ్లు కొనుగోలు చేశాయి. బాండ్ లు అన్ని పబ్లిక్ డొమైన్ లో ఉన్నాయి.ఒక ట్రాన్సరెంట్ కంపెనీ మధ్యవర్తిత్వం చేసింది. ఆ సంస్థకి సెబీ పర్మిషన్స్ ఉన్నాయి. బాండ్స్ ద్వారా సేకరించిన మొత్తం నుంచే రూ.2100 కోట్లు రుణ మాఫీ కోసం కేటాయించాం. రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ చేయడం తప్పా..??? రైతులకు మంచి చేస్తే కూడా ఓర్వలేరా?

మేం 9.3 శాతానికి తీసుకుంటే.. మీరు10.9 శాతం ఇంట్రెస్ట్ కి అప్పులు తీసుకున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ను దివాళా తీయించారు. బీఆర్ఎస్ హయాంలో ఇష్టారీతిగా ప్రభుత్వ భూములను పప్పు బెల్లాళ్ళ నచ్చిన వారికి అప్పనంగా కట్టబెట్టారు. 150 నుంచి 200 ఎకరాలు విక్రయించారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేశారు. అప్పుడు గుర్తుకు రాలేదా పర్యావరణ పరిరక్షణ..?? జంట జలాశయాలకు నష్టం చేసేలా జీవో 111 ను ఎత్తేసింది మీరు కాదా?

ఒక శాఖ నుంచి మరో శాఖకు భూ బదలాయింపు కు ప్రభుత్వం కేవలం ఒక జీవో మాత్రమే విడుదల చేస్తుంది. పట్టా పాస్ పుస్తకం ఇవ్వదు. మంత్రిగా పనిచేసిన కేటీఆర్ కు ఈ విషయం కూడా




తెలియదా?800 ఎకరాల్లో నాలెడ్జ్ పార్కు, ఫైనాన్షియల్ పార్కు ఏర్పాటు చేయడం ద్వారా రూ. లక్ష కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయి.. లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చాయి..

ప్రజల కోసం పని చేసే మా ప్రభుత్వంపై బీఆర్ఎస్ కు అంత ఈర్ష్య ఎందుకో అర్థం కావడం లేదు. వారి ప్రతి ఆలోచనలో విషం కనిపిస్తుంది. రాష్ట్రం అభివృద్ధి కాకుండా అడ్డుపడుతుంది.హరిత హారం పేరిట రూ.10,000 కోట్లు ఖర్చు పెట్టారు. మరి రాష్ట్రంలో పచ్చదనం ఎందుకు పెరగలేదు. అసలు ఎన్ని చెట్లు బతికి ఉన్నాయో లెక్క లేదు. అంటే ఆ డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి ?సెక్రటేరియట్ కట్టినప్పుడు 207 పెద్ద చెట్లు తొలగించారు. ఒక్క చెట్టును తిరిగి వేరే దగ్గర నాటే ప్రయత్నం చేయలేదు. కాళేశ్వరం కోసం 8వేల ఎకరాల అడవులను తొలగించడం వాస్తవం కాదా? మరి అప్పుడు పర్యావరణ పరిరక్షణ గుర్తు రాలేదా?నిబంధనలకు విరుద్ధంగా 2016 నుంచి 2019 వరకు 12.12 లక్షల చెట్లు తొలగించినట్లు సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో వెల్లడించిన విషయం వాస్తవం కాదా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం. మా ఆలోచనలు... అడుగులు ప్రజల కోసమే. ఇందులో ఎలాంటి సందేహం లేదు. మీ అనుభవంతో రాష్ట్రాభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వండి. మేం మనస్ఫూర్తిగా స్వీకరిస్తాం. దురుద్దేశం తో రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేలా దుష్ప్రచారం చేయొద్దని బీఆర్ఎస్, బీజేపీ నేతలకు విజ్ఞప్తి చేస్తున్నా.

## డాక్టర్లకు రాబోయే రోజుల్లో ఏఐ పెద్ద చాలెంజ్

- హెల్త్ కేర్ రంగంలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా మార్చాము
- చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజ్ 2019 బ్యాచ్ ఎంబీబీఎస్ స్టూడెంట్స్ స్నాతకోత్సవంలో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కరీంనగర్,మహానాడు: ప్రతి జిల్లాలో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ ఉన్న ఏకైక రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలన కాలంలో తెలంగాణలో మెడికల్ విద్య, ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. కరీంనగర్ చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజ్ లో జరిగిన 2019 ఎంబీబీఎస్ విద్యార్థుల స్నాతకోత్సవంలో పాల్గొన్న కేటీఆర్, పేషంట్లతో డాక్టర్లు సరిగా మాట్లాడితే సగం జబ్బు నయమవుతుందన్నారు.

నా చిన్నతనంలో మా అమ్మ కూడా నేను డాక్టర్ కావాలని కోరుకుంది. వ్యక్తిగత జీవితం, ప్రాధాన్యతలను కూడా పక్కన పెట్టి ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా డాక్టర్లు పనిచేయాల్సి ఉంటుందని కెసిఆర్ నాకు చెప్పారు. డాక్టర్లు పేషంట్లతో సరిగా మాట్లాడితే 50% జబ్బు నయమవుతుంది. ఇది ఒక సైకలాజికల్ ఎఫెక్ట్.

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ రూపంలో డాక్టర్లకు రాబోయే రోజుల్లో పెద్ద చాలెంజ్ ఎదురు కాబోతుంది. చాట్ జిపిటి , గ్రోక్ లు ప్రిస్క్రిప్షన్



లు కూడా రాస్తున్నాయి. ఏఐ ఇచ్చే సమాచారం ఆధారంతో చాలా మంది పేషెంట్లు డాక్టర్ల దగ్గరకు వస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఇలాంటి పేషెంట్లను చాలా జాగ్రత్తగా హ్యాండిల్ చేయాల్సి ఉంటుంది. కరుణ, సానుభూతి తో రోగులకు డాక్టర్లు సేవ చేయాలి.

బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలన కాలంలో తెలంగాణలో మెడికల్ విద్య, ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాం. ప్రతి జిల్లాలో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ ఉన్న ఏకైక రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే. హెల్త్ కేర్ రంగంలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా మార్చాము. వైద్యరంగంలో తెలంగాణ సాధించబోయే ప్రగతిలో మీరందరూ భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్.. కాంగ్రెస్ అవమానాలు

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను కాంగ్రెస్ అనేకసార్లు అవమానించింది.1951లో హిందూకోడ్ బిల్లు, సామాజిక న్యాయం సాధికారత అంశాలపై అంబేద్కర్ అభిప్రాయాలతో నెహ్రూ విభేదించిన కారణంగా మనస్థాపం చెంది, అంబేద్కర్ కేంద్ర న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు.

1952 లోక్‌సభ ఎన్నికల్లో నెహ్రూ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులతో చేతులు కలిపి అంబేద్కర్ ను ఓడించడంలో కీలక పాత్ర పోషించింది. 1954 ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన అంబేద్కర్‌ను ఓడించడానికి కాంగ్రెస్ స్వయంగా అభ్యర్థిని నిలబెట్టింది.

అంబేద్కర్‌ను చరిత్రలో ప్రాధాన్యత తగ్గించే ప్రయత్నాలు కాంగ్రెస్ నుండి కొనసాగాయి.

నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ హయాంలోనే అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదు. అంబేద్కర్‌ను ఓడించిన అభ్యర్థి ఎన్.ఎస్. కజ్రోల్కర్‌కు 1970లో కాంగ్రెస్ ప్రభుత్వం పద్మభూషణ్ ప్రదానం చేసింది.

పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచేందుకు కూడా కాంగ్రెస్ ప్రాధాన్యం ఇవ్వలేదు.

అంబేద్కర్ అంత్యక్రియలు దేశ రాజధాని ఢిల్లీలో జరగనీయకుండా మృతదేహాన్ని ముంబయికి తరలించారు.అంబేద్కర్ మృతదేహాన్ని పంపిన విమాన చార్జీలను చెల్లించాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వం వారి భార్యకు పంపించింది.

### ఎస్సీ, ఎస్టీలకు కాంగ్రెస్ ద్రోహం

కాంగ్రెస్ పాలనలోనే ఎస్సీ, ఎస్టీలపై అనేక అఘాయిత్యాలు జరిగాయి. దళితులకు సంబంధించిన సమస్యలను కాంగ్రెస్ విస్మరించి, సామాజిక న్యాయాన్ని దూరం చేసింది.1961లో నెహ్రూ ముఖ్య మంత్రులకు రాసిన లేఖలో రిజర్వేషన్లను "తక్కువ ప్రమాణాలకు దారితీసే చర్య"గా అభివర్ణించారు.

శ్రేణి ఆధారిత రిజర్వేషన్లను కాంగ్రెస్ బలహీన పరిచే విధంగా వ్యవహరించింది. ఇందిరా గాంధీ హయాంలో మండల్ కమిషన్ సిఫార్సుల అమలు ఆలస్యం జరిగింది. 1985లో రాజీవ్ గాంధీ "రిజర్వేషన్లు మన సమాజాన్ని అస్తవ్యస్తం చేస్తాయని" వ్యాఖ్యానించారు.

1990లో రాజీవ్ గాంధీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ లోక్‌సభలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### రిజర్వేషన్లపై కాంగ్రెస్ కుట్రలు

ఓబీసీ రిజర్వేషన్లను ప్రతిపాదించిన కాకా కలేల్కర్ కమిషన్ సిఫార్సులను కాంగ్రెస్ తిరస్కరించింది.రాష్ట్రాల్లో మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ కుట్రలు చేసింది.



### రాజ్యాంగానికి విరుద్ధంగా కాంగ్రెస్ చర్యలు

జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే అధికరణ 370ను కాంగ్రెస్ ప్రవేశపెట్టింది, దీనిని అంబేద్కర్ తీవ్రంగా వ్యతిరేకించారు. హిందూ స్మృతి బిల్లును ఆమోదించడంలో కాంగ్రెస్ వైఫల్యం, మహిళా హక్కులకు వ్యతిరేకంగా వ్యవహరించింది.

పార్లమెంటు, చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లను సాధించడంలో



కాంగ్రెస్ ఆసక్తి చూపలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులు, వెనుకబడిన వర్గాల హక్కులను విస్మరించి, ఓటు బ్యాంక్ రాజకీయాలను మాత్రమే ప్రోత్సహించింది.

### బీజేపీ ప్రభుత్వం సేవలు (అంబేద్కర్ గౌరవార్థం)

బిజెపి, వాజ్ పేయి మద్దతుతోనే నాటి వీ.పి.సింగ్ ప్రభుత్వం అంబేద్కర్ కు భారతరత్న అవార్డు ప్రదానం చేశారు.ఎన్డీఏ అధికారంలో ఉన్నప్పుడు అంబేద్కర్ జయంతి అయిన ఏప్రిల్ 14న రాష్ట్రీయ సమరసత దినంగా నిర్వహించాలని నిర్ణయించారు.

### నరేంద్ర మోదీ ప్రభుత్వం "పంచతీర్థాల అభివృద్ధి" ప్రాజెక్ట్ ద్వారా అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తోంది.

జన్మభూమి – మహు, మధ్యప్రదేశ్
శిక్షాభూమి – లండన్ హౌజ్, లండన్
దీక్షాభూమి – భౌద్ధధర్మాన్ని స్వీకరించిన స్థలం, నాగ్ పూర్
మహాపరినిర్వాణ్ – దిల్లీలో అంబేద్కర్ నివాసం
చైత్యభూమి – అంత్యక్రియలు జరిగిన ప్రాంతం, ముంబై

రూ.200 కోట్లతో దిల్లీలో 26, అల్లీపూర్ రోడ్డులో అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ ఏర్పాటు చేశారు.

అంబేద్కర్ స్మారక స్టాంపు, బిల్లుల విడుదల.

అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా 120 దేశాల్లో సామాజిక న్యాయం, సమరసత వేడుకలు నిర్వహించింది. పార్లమెంట్ లో అంబేద్కర్ చిత్రపటం, సుప్రీంకోర్టు, న్యాయమంత్రిత్వ శాఖలో వారి విగ్రహం ఏర్పాటు చేసింది. రాజ్యాంగం అమోదం పొందిన నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా పాటిస్తున్నారు.

డిజిటల్ ఇండియాలో ఆర్థిక సేవల కోసం భీమ్ యాప్‌ను మోదీ ప్రారంభించి అంబేద్కర్ ఆర్థిక దార్శనికతకు గౌరవం కల్పించారు.

అంబేద్కర్ రాజ్యాంగ ఫలితంగా మహిళలకు సాధికారత కల్పించేందుకు 2023లో నారీ శక్తి వందన్ బిల్లు (33% రిజర్వేషన్లు) బీజేపీ ప్రవేశపెట్టింది.

అధికరణ 370ని రద్దు చేసి, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేసింది.

దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ పేరుతో అనేక పథకాలను అమలు చేసింది.

జాతీయ బీసీ కమిషన్ కు బిజెపి రాజ్యాంగ బద్ధత కల్పించింది. మోదీ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను కార్యరూపంలోకి తీసుకువచ్చి, సామాజిక సమానత్వాన్ని నిశ్చితంగా కొనసాగిస్తుంది. అంబేద్కర్ ఆశయాల సాధనలో కాంగ్రెస్ విఫలమైందని చరిత్ర స్పష్టంగా చూపిస్తుంది. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు సమానత్వాన్ని మరియు న్యాయాన్ని అందించడంలో ముందు వరుసలో ఉంది.

-భరత్

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 13, ఏప్రిల్ 2025 ‖



# రేషనలైజేషన్‌తో సచివాలయ ఉద్యోగుల్లో గందరగోళం

● నలమారు చంద్రశేఖర్‌రెడ్డి ఆగ్రహం



**తాడేపల్లి, మహానాడు:** సచివాలయాల్లో రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వం చేస్తున్న మార్పులతో ఉద్యోగుల్లో గందరగోళం నెలకొందని, ఇది కచ్చితంగా సచివాలయ ఉద్యోగులను తగ్గించే చర్య అని వైయస్సార్‌సీపీ పెన్షనర్స్ అండ్ ఎంప్లాయీస్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని ప్రభుత్వం కుట్ర చేస్తోందని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన ఆక్షేపించారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించాలనే స్ఫూర్తితో అధికారంలోకి వచ్చిన అతికొద్ది కాలంలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా అక్టోబర్ 2న, 2019న గాంధీ జయంతి రోజున ఒకేసారి దాదాపు 15,004 గ్రామ వార్డు సచివాలయాలను ప్రారంభించిన ఘనత నాటి సీఎం వైయస్ జగన్‌కు దక్కుతుంది. అన్ని రకాల సౌకర్యాలు కల్పించి 10 మంది ఉద్యోగులతో ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిట్లోకే సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించడం జరిగింది.

కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు తెర తీసింది. 25వేల ఉద్యోగ నియామకాలు చేపట్టాల్సి ఉన్నా, దాన్ని పూర్తిగా వదిలేసింది. మరో వైపు 1.27 లక్షల ఉద్యోగుల్లో 15 వేల మంది ఎక్కువ అంటూ ప్రచారం చేస్తోంది. ఏటా 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న కూటమి ప్రభుత్వం, ఉన్న ఉద్యోగాలనే తొలగించి ఉద్యోగుల పొట్ట కొట్టింది. పైగా ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు గడిచినా ఎన్నికల్లో చెప్పినట్టు నిరుద్యోగ భృతి కూడా ఇవ్వడం లేదు.

రేషనలైజేషన్ పేరుతో జనాభా ప్రాతిపదికన సచివాలయాలను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించి ఉద్యోగుల సంఖ్యను కూడా తగ్గించే ప్రక్రియను ప్రారంభించింది. ఈ మేరకు జీవో నెం.1 జారీ చేశారు. ఉద్యోగులను జనరల్, టెక్నికల్ సిబ్బందిగా విభజించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జనరల్ విభాగాలకు కేటాయించిన సిబ్బంది విధులకు సంబంధించి జీవో ఎంఎస్ నెం.3 జారీ చేసిన ప్రభుత్వం, టెక్నికల్ విభాగాలకు కేటాయించిన సిబ్బంది విధులకు సంబంధించి త్వరలోనే మరో జీవో విడుదల చేస్తామని ప్రకటించింది. సచివాలయాలతో పాటు, రైతు భరోసా కేంద్రాల్లో కూడా ఉన్న 4 వేల ఖాళీ పోస్టులకు ప్రభుత్వం తగ్గించుకోవాలని నిర్ణయించింది.

# మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడటమే ప్రభుత్వ ధ్యేయం

● డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**దర్శి, మహానాడు:** దర్శి మండలం, రామచంద్రాపురం గ్రామంలో శనివారం శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభనా కార్యక్రమంలో టీడీపీ దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ మంచి ప్రభుత్వంలో మంచి ఆలోచనలతో మంచి కార్యక్రమాలతో ప్రజల హక్కులను కాపాడటమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రజల మధ్య వర్గ వైషమ్యాలు లేకుండా కులమతాలకతీతంగా దైవభక్తితో ప్రజలందరూ కలిసి ఇలాంటి కార్యక్రమాలను జరుపుకోవడం విశేషమన్నారు. ఈ సంప్రదాయం కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమన్నది అర్థమవుతుందన్నారు. మీ అందరి ఆడపడుచుగా, మీ అందరి బిడ్డగా దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మారుస్తానని ఈ సందర్భంగా మరోసారి మాట ఇస్తున్నాను. ఈ కార్యక్రమం లో రామచంద్రాపురం గ్రామ టీడీపీ నాయకులు, మహిళలు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ బుడంగుంట్ల బాలయ్య, మండల నాయకులు సానే సుబ్బయ్య, చిన్నా, టీడీపీ జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### పాడైన బొప్పాయి తోట పరిశీలన

అకాల వర్షాలకు దెబ్బతిన్న దర్శి మండలం, ఎర్రఓబనపల్లి లోని బీర తోట రైతులను, చందలూరు గ్రామంలోని బొప్పాయి పంటను శనివారం డాక్టర్ లక్ష్మి పరిశీలించారు. నియోజకవర్గంలో బొప్పాయి, బీర, పొగాకు, మిర్చి, కంది పంటల కు అపార నష్టం సంభవించడం బాధాకరమన్నారు. వ్యవసాయ అధికారులకు వెంటనే పంట నష్టాలు అంచనాలు వేసి కలెక్టర్ కి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆమె కోరారు. ప్రభుత్వపరంగా రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టికల్చర్, పంచాయతీ కార్యదర్శి, ఎర్రబనపల్లి, చందలూరు గ్రామ రైతులు, మండల నాయకులు సానే సుబ్బయ్య, చిన్నా, జనసేన నాయకులు పుప్పాల పాపారావు, టిడిపి జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గోవులు మృతి చెందాయని భూమన తప్పుడు ప్రచారం!

● చేజర్ల వేంకటేశ్వర రెడ్డి విమర్శ




**నెల్లూరు, మహానాడు:** టీటీడీ గోశాలలో వంద గోవులు మృతి చెందాయని భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన శనివారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న అయిదేళ్ళలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భ్రష్టు పట్టించింది. ఆఖరకు భక్తులు పరమ పవిత్రంగా భావించే లడ్డు తయారీలో కూడా కల్తీ నెయ్యి వాడిందని ఆరోపించారు. తిరుమల చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వ హయంలో అక్రమాలు జరిగాయి.

తిరుమల పవిత్రత మంట కలిపింది. సామాన్య భక్తులను గాలికొదిలి వీఐపీ సేవలో తరించారు. బ్రేక్ దర్శనాలను కూడా అమ్ముకున్న ఘనత వైసీపీ ప్రజా ప్రతినిధులదని చేజర్ల విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమల దేవస్థానం పవిత్రతను కాపాడటానికి, సామాన్య భక్తులను మెరుగైన సేవలు అందించడానికి అనేక చర్యలు తీసుకుంది..

టిటిడి గోశాలలో గోవులు సంరక్షణ కొరకు 260 మందికి పైగా సిబ్బంది పనిచేస్తూ ,గోశాలలో ఉన్న 2668 గోవులను కంటికి రెప్పలా చూసుకుంటున్నారని ఆయన తెలిపారు.

# రామయ్య మృతి పర్యావరణానికి తీరని లోటు



● ప్రగాఢ సంతాపం తెలిపిన హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హరియాణా:** కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య మృతి తో పచ్చ దనానికి, పర్యావరణ పరిరక్షణకు తీరని లోటు అని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదమిస్తూ మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారి, పేదరికంలో ఉన్నప్పటికీ సమాజసేవ కోసం తన ఆస్తినంతా వెచ్చించి సేవ చేసిన గొప్ప పర్యావరణ రక్షకుడు రామయ్యని, వారి మృతి పర్యావరణ రక్షకులకు తీరని లోటు అని దత్తాత్రేయ రామయ్య సేవలను కొనియాడారు. దర్పల్లి రామయ్య జీవితం మనందరికీ ఆదర్శనీయమని ఆయన పేర్కొన్నారు.పద్మశ్రీ వనజీవి దర్పల్లి రామయ్య మృతిపట్ల తన ప్రగాఢ సంతాపాయాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని, ఈ కష్ట సమయాన వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్టు బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవస్థ క్రమబద్ధీకరణకు ప్రభుత్వం కృషి

● వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్



**అమరావతి, మహానాడు:** తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తోంది.. ఐదేళ్ల పాటు అబద్ధాలు మోసాలతో పాలన సాగించిన జగన్ రెడ్డి ప్రభుత్వం ఇంకా అదే తోవలో పయనిస్తూ... విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేయడం సిగ్గు చేటని వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ విమర్శించారు. ఈ మేరకు ఆయన శనివారం ఇక్కడి విలేఖర్లతో మాట్లాడారు. ప్రతిపక్ష హోదా లేకుండా వైసీపీని చిత్తుగా ప్రజలు ఓడగొట్టినా వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి మారలేదు. గత ప్రభుత్వం రూ.4271 కోట్లు ఫీజు రీయిం బర్స్‌మెంట్ బకాయిల కుప్ప పెట్టి పోయింది. ఆ బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకొని ఇప్పటివరకు జనవరిలో రూ.788 కోట్లు, మార్చిలో రూ.600 కోట్లు మొత్తంగా రూ.1,388 కోట్లు విడుదల చేసింది. త్వరలోనే మరో రూ.400 కోట్ల విడుదలకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలిపారు.

2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం గత ప్రభుత్వ బకాయిలు మేమెందుకు చెల్లించాలి అని విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నది. ప్రభుత్వం మారినా.. అభివృద్ధి, సంక్షేమాలు కొనసాగించే ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిర్వీర్యం చేస్తూ టీడీపీ హయాంలో ప్రారంభమైన అభివృద్ధి, సంక్షేమాలకు నిలిపివేసింది, మరికొన్ని ధ్వంసం చేసిందని దుమ్మెత్తిపోశారు. కానీ ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకున్న కూటమి ప్రభుత్వం, విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సంస్కరణల దిశగా అడుగులు వేసింది. నిలిచిపోయిన సర్టిఫికెట్ల సమస్యను పరిష్కరిస్తూ, 10 లక్షలమందికి పైగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకుందన్నారు.

# భూమన ఆరోపణలు అవాస్తవాలు.. పోలీసులు చర్యలు తీసుకోవాలి

● కొనకళ్ళ నారాయణరావు డిమాండ్




**మచిలీపట్నం, మహానాడు:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకర్ రెడ్డితప్పుడు ప్రచారం చేస్తున్నారని, గోవుల మరణాలపై ఆయన అసత్యాలు పలుకుతూ మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు కుట్ర పన్నుతున్నారని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఇక్కడ శనివారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు.

"అదొక నల్ల రాయి... దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుంది" అంటూ గతంలో వెంకటేశ్వర స్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి. గోవుల మరణాలంటూ అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. నేను నాస్తికుడినని స్వయంగా కరుణాకర్ రెడ్డి ప్రకటించుకున్న విషయం వాస్తవమని, గోశాలలో 100 ఆవులు చనిపోయినట్టు కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని వారన్నారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టుతున్నందుకు, టీటీడీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామకృష్ణ ప్రసాద్, యార్లగడ్డ సీతా రామయ్య, వేముల కృష్ణారావు, పామర్తి నరేష్, వల్లూరి రాంబాబు, జిల్లా సగర సాధికారక కన్వీనర్, తాడిశెట్టి వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిని అపవిత్రం చేసిన భూమన టీడీపీపై నిందలు వేయడమా?

● కర్నూలు పార్లమెంట్ టీడీపీ నేతలు నాయకుల విమర్శ

**కర్నూలు, మహానాడు:** వైసీపీ అధికారంలో ఉండగా అన్యమతస్తుడైన భూమన కరుణాకర రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా పదవి



పొంది అపవిత్రం చేశారని కర్నూలు పార్లమెంట్ టీడీపీ నేతలు నాయకుల విమర్శించారు. టీటీడీ గోశాలలో ఒకటో, రెండో గోవులు మరణిస్తే వాటికి కారణం తెలుగుదేశం పార్టీ వారంటూ తప్పుడు ఆరోపణలు చేసిన భూమన అన్యమతస్తుడు. తాను జగన్ రాసి పంపిన తప్పుడు రాతలను చదివి టీడీపీ వారిపై నిందలు వేస్తున్నారని వారు ఆరోపించారు.

ఈ మేరకు టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, యం.యల్.సి.బి.టి.నాయుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకెపోగు ప్రభాకర్, వై.నాగేశ్వరరావు యాదవ్ శనివారం విలేఖర్లతో మాట్లాడారు. 151 సీట్లతో ప్రజలు గెలిపించి అధికారాన్ని అప్పగిస్తే రాష్ట్రాన్ని ధ్వంసం చేశారన్నారు. దీంతో గత ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం చేసినా వైసీపీ నేతలు గుణపాఠాలు నేర్చుకోలేదని దుయ్యబట్టారు.

# ఇంటర్‌లో 'ఎంజేపీ' ప్రభంజనం!

- సెకండ్ ఇయర్ లో 98 శాతం
- ద్వితీయ సంవత్సర పరీక్షలకు 1,608 మంది విద్యార్థులు హాజరు..
- 1,578 మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- ఫస్ట్ ఇయర్ 92.40 శాతం ఫలితాలు రాక
- మొదటి సంవత్సర పరీక్షలకు 1,925 మంది విద్యార్థులు హాజరు
- 1,779 మంది ఉత్తీర్ణత
- ఫస్ట్, సెకండియర్ కలిపి 2 కళాశాలల్లో 100 శాతం రిజల్ట్
- సెకండియర్ ఇయర్ లో 7 కళాశాల్లో వంద శాతం ఫలితాలు
- ఫస్ట్ ఇయర్‌లో 2 కళాశాల్లో 100 శాతం
- రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు కంటే ఎంజేపీ ఫలితాలే అత్యుత్తమం
- ప్రభుత్వ పరిధిలోని రెసిడెన్షియల్ కళాశాల్లోనూ ఎంజేపీదే అగ్రస్థానం
- ఫలితాలపై సవిత హర్షం
- అధ్యాపకులకు, విద్యార్థులకు మంత్రి అభినందనలు

**అమరావతి, మహానాడు:** ఇంటర్ మీడియట్ ఫలితాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సెకండ్ ఇయర్ లో 98 శాతం, ఫస్ట్ ఇయర్ లో 92.40 శాతం మేర ఫలితాలు సాధించారు. రాష్ట్రంలో మిగిలిన ప్రభుత్వ జూనియర్, ఇతర రెసిడెన్షియల్ కళాశాలల కంటే ఎంజేపీ విద్యార్థులు మెరుగైన ఫలితాలతో ముందంజలో నిలిచారు. రాష్ట్ర ఫలితాల కంటే ఎంజేపీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించడం విశేషం. శనివారం ఉదయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఏపీ ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను ఒకేసారి విడుదల చేసిన చేసిన విషయం విదితమే.

ఈ ఫలితాల్లో ఎంజేపీ బీసీ కళాశాలలు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అత్యుత్తమ రిజల్ట్స్ సాధించాయి. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షలకు 18 ఎంజేపీ కళాశాలలకు విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు 1,608 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 1,578 మంది ఉత్తీర్ణులయ్యారు. 30 మంది మాత్రమే ఫెయిలయ్యారు. ఇంటర్ సెకండియర్ లో ఉత్తీర్ణత శాతం 98 శాతంగా నమోదయ్యింది.

సెకండ్ ఇయర్ ఎంపీసీలో వెయ్యి మార్కులకు బి. దివాకర్ అనే విద్యార్థి 984 మార్కులు, బైపీసీలో కె.కవితాభాయి 982 మార్కులు సాధించారు. మొదటి సంవత్సర పరీక్షలకు 1,925 మంది హాజరుకాగా, వారిలో 1,779 మంది ఉత్తీర్ణులయ్యారు. 146 మంది ఫెయిల్ కాగా, మొదటి సంవత్సర పరీక్షల్లో 92.40 శాతం మేర ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 470 మార్కులకు గానూ ఎం.మనోజ్ కు 463 మార్కులు రాగా, బైపీసీలో 440 మార్కులకు జి.మేఘన, జి.దస్తగిరి, సీహెచ్ రాణి 435 మార్కులు సాధించారు.

### 2 కళాశాలల్లో 100 శాతం రిజల్ట్

ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి రెండు ఎంజేపీ బీసీ జూనియర్ కళాశాలు వంద శాతం ఫలితాలు రాబట్టాయి. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట(బాలురు) ఎంజేపీ కళాశాలలకు చెందిన విద్యార్థులంతా ఫస్ట్, సెకండ్ ఇంటర్ లో వంద శాతం మేర ఉత్తీర్ణులయ్యారు.

### ఇంటర్ సెకండ్‌లో 7 కళాశాలలో వంద శాతం రిజల్ట్

ఇంటర్ సెకండ్ ఇయర్ లో 18 కళాశాలలకు 7 కళాశాలల్లో వంద శాతం మేర ఫలితాలు వచ్చాయి. ఇంటర్ సెకండియర్ పరీక్షలకు హాజరైన కోట(బాలురు), గుడిబండ(బాలికలు), బేతమచర్ల(బాలురు), నెరవాడ(బాలికలు), సోడం(బాలురు), దొరవారిసత్రం(బాలురు), నెల్లిమర్ల(బాలికలు)కు చెందిన ఎంజేపీ జూనియర్ కళాశాలల విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యారు.

### ఫస్ట్ ఇంటర్ లో 2 కళాశాలల్లో వంద శాతం ఫలితాలు


ఫస్ట్ ఇంటర్ లో రెండు ఎంజేపీ కళాశాల విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలకు హాజరైన శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట(బాలురు) విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యారు.

### రాష్ట్ర సగటు ఫలితాలు కంటే అత్యుత్తమం

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ఎంజేపీ కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. రాష్ట్ర స్థాయి సగటు ఫలితాలు పరిశీలిస్తే... ఫస్ట్ ఇంటర్ లో 70 శాతం ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాలు 92.40 శాతం మేర ఫలితాలు సాధించాయి. ఇంటర్ సెకండియర్ లో రాష్ట్ర వ్యాప్తంగా 83 శాతం మేర ఫలితాలు రాగా, ఎంజేపీ కళాశాల విద్యార్థులు 98 శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం.

### ఎంజేపీ బీసీ విద్యార్థుల సత్తా...

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు, ఏపీఆర్జీసీ, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఫలితాలు పరిశీలిస్తే...ఎంజేపీ బీసీ కళాశాలలు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. సెకండ్ ఇంటర్‌లో ఎంజేపీ బీసీ కళాశాలలు 98 శాతం మేర ఫలితాలతో అగ్రస్థానంలో నిలిచాయి. ఏపీఆర్జేసీ 96 శాతం, సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ కళాశాలు 94 శాతంతో రెండు మూడు స్థానాల్లో నిలిచాయి. ఏపీ ట్రైబల్ ఫెల్ఫేర్ రెసిడెన్షియల్ 91 శాతం, కేజీబీవీలు 84 శాతం, మోడల్ స్కూళ్లు 82 శాతం, ప్రభుత్వ కళాశాలలు 69 శాతంతో తరువాత స్థానాల్లో నిలిచాయి.



### మంత్రి సవిత అభినందనలు

ఇంటర్ ఫలితాల్లో ఎంజేపీ బీసీ కళాశాలు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు దీటుగా ఎంజేపీ బీసీ కళాశాలు ఫలితాలు సాధించాయన్నారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన గుడిబండ (బాలికలు), తిరుపతి జిల్లా కోట (బాలురు) ఎంజేపీ కళాశాలు వంద శాతం ఫలితాలు సాధించాయన్నారు. ఇంటర్ సెకండియర్ లో 7 కళాశాలలు, ఫస్ట్ ఇయర్ లో 2 కళాశాలల విద్యార్థులు వంద శాతం మేర ఉత్తీర్ణత సాధించారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థుల విద్యకు ఎంతో ప్రాధాన్యమిస్తోందని, సీఎం చంద్రబాబు ఆశయాలు నెరవేర్చేలా ఇంటర్ లో ఫలితాలు రాబట్టినందుకు ఆమె ఆనందం వ్యక్తంచేశారు. అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో విశేష కృషి చేసిన ఎంజేపీ బీసీ అధ్యాపకులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి, విద్యార్థులకు మంత్రి సవిత అభినందనలు తెలిపారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 13, ఏప్రిల్ 2025



## కార్పొరేషన్ ఉర్దూ స్కూల్ విద్యార్థి ప్రతిభ

◆ **ఇంటర్మీడియట్ బైపీసీలో 98.5% ఉత్తీర్ణత అబ్దుస్ శమీ**

**కడప, మహానాడు:** పదో తరగతి వరకు కడప నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ మీడియం స్కూల్లో విద్య అభ్యసించిన అబ్దుస్ శమీ ఇంటర్మీడియట్ ఫలితాలలో బైపీసీ విభాగంలో 985/1000 మార్కులు సాధించారు. అబ్దుస్ శమీ తండ్రి ప్రభుత్వ ఉద్యోగి, ప్రస్తుతం మైనారిటీ సంక్షేమ శాఖలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్, కమిటీ ఈవో, నూర్ భాషా ఫెడరేషన్ వీసీ అండ్ ఎం.డిగా విధులు నిర్వహిస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగస్తుల మంచి ర్యాంకుల కోసం వారి పిల్లలను కార్పొరేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసించేందుకు చేర్పించడం సహజం. కానీ, కొందరు ఉద్యోగస్తులు వారి పిల్లలను నిబద్ధతతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడం అరుదు. ఉర్దూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులకు కూడా అద్భుతాలు సృష్టించవచ్చునని అబ్దుస్ శమీ ఫలితాల ద్వారా నిరూపించారు. మరెందరో ప్రభుత్వ ఉద్యోగస్తుల పిల్లలకు స్ఫూర్తిగా నిలవాలని కోరుకుందాం.



గుంటూరు ఆర్.అగ్రహారంలోని రాజ్య లక్ష్మీ సమేత లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రథోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్వయంగా రథం లాగి రథోత్సవాన్ని ప్రారంభించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నిలిచిన లావాదేవీలు!

మొదటి పేజీ తరువాయి..

యూపీఐ చెల్లింపులలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది.

మధ్యాహ్నం 12 గంటల సమయానికి సమస్య మరింత పెరిగింది. ఆ సమయంలో ఏకంగా 1200 మంది యూపీఐ చెల్లింపులపై రిపోర్ట్ చేశారు. 66 శాతం యూజర్లకు పేమెంట్ చేసే సమయంలో సమస్య తలెత్తినట్లు పేర్కొన్నారు. మరో 34 శాతం మంది యూజర్లకు ఫండ్ ట్రాన్స్‌ఫర్ కావడం లేదని రిపోర్ట్ చేశారు. ఇటీవల మార్చి నెలాఖరులలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ ఉన్న యూపీఐ వినియోగదారుల టెక్నికల్ ప్రాబ్లమ్ తో పేమెంట్స్ చేయలేకపోయారని తెలిసిందే.

## నువ్వు ఓట్ ఫర్ నోట్‌కు బ్రాండ్ అంబాసిడర్!

మొదటి పేజీ తరువాయి..

సిద్దిపేట 25ఏళ్ల కీర్తి ఈ మట్టి బిడ్డలకే ఉందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో 27 న జరిగే పార్టీ రజతోత్సవం సందర్భంగా జన సమీకరణ పై సిద్దిపేట పట్టణ, చిన్న కోడూరు మండల పార్టీ సమావేశం లో పాల్గొన్నారు.. 27న పెద్ద ఎత్తునా తరలాలి అని చెప్పారు. పల్లె పల్లె నా జెండా ఎగరవేయాలి.. పెద్ద ఎత్తున తరలాలి అని కోరారు.

తెలంగాణ ప్రజల గుండెల్లో ముమ్మాటికీ గులాబీ జెండా నె గుడి కట్టుకుంది అని హరీష్ రావు అన్నారు. కెసిఆర్ మళ్ళీ కావాలి రావాలి అని ప్రజలు కోరు కుంటున్నారన్నారు కెసిఆర్ హయాంలో పెట్టు బడులు వచ్చాయని తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఆదర్శంగా నిలిచిందని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానాలు ఇచ్చి ఎంత స్పీడ్ గా వచ్చిందో.. ఎన్నికల తరవాత ఎగవేతల తో అంతే స్పీడ్ గా పడిపోయిందన్నారు.. నాది యంగ్ ఇండియా బ్రాండ్ అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి.. నువ్ ఎందులో బ్రాండ్ అంబాసిడర్ ప్రజలు చెప్పుతారు అని హరీష్ రావు రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు.

" నువ్ ఓట్ ఫర్ నోట్ కు బ్రాండ్ అంబా సిడర్, పేగులు మేడల వేసుకుంటా అనడం లో... బూతులు మాట్లాడడం లో.. లగ చెర్ల రైతు లను జైల్లో పెట్టడం లో హైడ్రా తో ఇల్లు కూర్చడం లో... అడవులను నరికేయడం లో.. రేవంత్ రెడ్డి అంబా సిడర్ అని ఏద్దేవా చేశారు.. పాలనా అంత ఆగం.. ఆగం.. సగం సగం అని, దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి రుణ మాఫీ సగం చేసాడు.. గ్యాస్ సిలెండర్ సగం మందికే.. ఉచిత కరెంట్ సగం సగం నె.. నాడు నొ ఎల్ ఆర్ ఎస్.. నో బి ఆర్ ఎస్ అని రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లు మాట్లాడారు.. నేడు ఎల్ ఆర్ ఎస్ ను ముక్కు పిండి వసులు చేస్తున్నారు.. హెూడింగ్స్ పెట్టి కట్టాలి అని ప్రజల మీద భారం వేస్తున్నారని మండిపడ్డారు.. బి ఆర్ ఎస్ చేస్తే తప్పు.. కాంగ్రెస్ చేస్తే ఒప్పా... రేవంత్ రెడ్డి ఉద్దెర మాటలు.. ఉల్టా పాలన..

బి ఆర్ ఎస్ వాళ్లు కాళ్ళ ల్లో కట్టే పెడుతున్నారు అని మాట్లాడుతుండు.. ఎందుకు మహిళలకు 2500 ఇస్తా అంటే నా? 4వేల పెన్షన్ చేస్తా అంటే నా.. తులం బంగారం కెసిఆర్ కిట్ రైతు బందు 15000 ఇస్తా అని ఇవ్వకుంటే కట్టే పెట్టామా? పాలన చేత కాక ఉద్దెర మాటలు మాట్లాడుతుండు అబద్దాలు మాట్లాడుతుండు రేవంత్ రెడ్డి.

## 14న భూ భారతి ప్రారంభోత్సవం

మొదటి పేజీ తరువాయి..

స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వెబ్ సైట్‌తో పాటు యాప్‌ను పటిష్టంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, రెవెన్యూ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, సీసీఎల్‌ఏ కార్యదర్శి మకరంద్ తదితరులు పాల్గొన్నారు.






## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలలో కూటమి తీవ్ర నిర్లక్ష్యం

◆ **మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆగ్రహం**

**తాడేపల్లి, మహానాడు:** రాష్ట్రంలోని పేద విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు



మేరుగు నాగార్జున మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజుల కోసం కాలేజీ యాజమాన్యాలు చేస్తున్న ఒత్తిడితో విద్యార్థులు చదువులను వదిలి కూలికి వెళ్ళాల్సిన దారుణమైన పరిస్థితిని ఈ కూటమి ప్రభుత్వం కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే...

వైయస్ జగన్ పాలనలో రాష్ట్రంలో విద్యావ్యవస్థ పరిఢవిల్లింది. కూటమి సర్కార్ హయాంలో ప్రస్తుతం విద్యావ్యవస్థ కునారిల్లుతోంది. విద్యాశాఖా మంత్రి, ట్విట్టర్ కింగ్ నారా లోకేష్ నిత్యం రాజకీయ కక్ష సాధింపుల్లోనే తలమునకలు అవ్వడం వల్ల విద్యారంగంను పట్టించుకునే వారే లేకుండా పోయారు. ఒకవైపు రాష్ట్రంలో విద్యాప్రమాణలు పూర్తిగా క్షీణిస్తుంటే, మరోవైపు విద్యార్దులు ఫీజులు చెల్లించలేక విద్యకు దూరమవుతున్నారు. ప్రతి మూడునెలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ప్రభుత్వం రూ.700 కోట్లు చెల్లించాల్సి ఉంది. కూటమి సర్కార్ ఇప్పటి వరకు దాదాపు రూ.2,800 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను బకాయి పెట్టింది.

అలాగే ఏడాదికి చెల్లించాల్సిన వసతి దీవెన బకాయిలు రూ.1100 కోట్లు కూడా బకాయి పెట్టింది. మొత్తంగా చూస్తే రూ.3900 కోట్లు విద్య కోసం చెల్లించాల్సిన దానిని ప్రభుత్వం చెల్లించకుండా నిలిపివేసింది. దీనితో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తున్నాయి. ప్రభుత్వం నుంచి పీజు రీయింబర్స్‌మెంట్ రాకపోతే విద్యార్థులే సొంతగా చెల్లించాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. పరీక్షల సమయంలో హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయి. ఫీజు బకాయిలపై ఇటీవల వైయస్ఆర్‌సీపీ ఫీజు పోరు ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చింది. దీనితో బకాయిలును విడుదల చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించిందే తప్ప, ఎంత మేరకు బకాయిలు విడుదల చేశారు, ఇంకా ఎంత చెల్లించాల్సి వుంది, ఎప్పుడు చెల్లిస్తారో చెప్పడం లేదు.

## టీటీడీ గో మరణాలపై కరుణాకర రెడ్డి అసత్య ప్రచారం!

◆ **మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర**

◆ **టీటీడీ ప్రతిష్ఠకు భంగం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలి**

◆ **నూకసాని బాలాజీ డిమాండ్**

**ఒంగోలు, మహానాడు:** తిరుమల తిరుపతి దేవస్థానం గో మరణాలపై అసత్య ప్రచారం తగదని, భూమన కరుణాకరరెడ్డి మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర చేస్తున్నారని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ టూరిజం పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. 'అదో నల్లరాయి.. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ' గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారని ఆరోపించారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.

కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమన్నారు. గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు



సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయని, ఇవి గత అయిదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుందన్నారు.

కరుణాకర రెడ్డి ప్రెస్‌మీట్‌లో చనిపోయినట్టు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదని, ఎక్కడివో.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

## వక్ఫ్ బిల్లుపై వైసీపీ రెండు నాలుకల ధోరణి!

◆ **లోక్ సభలో వ్యతిరేకించి రాజ్యసభలో ఓకే చెప్పిన వైసీపీ ఎంపీలు**

◆ **ముస్లింల చేతుల్లోనే వక్ఫ్ నిర్వహణ**

◆ **చంద్రబాబు సూచనతోనే వక్ఫ్ బిల్లు జేపిసికి..**

◆ **టీడీపీ సూచించిన సవరణలకు ఆమోదం మా విజయమే**

◆ **కూటమి ప్రభుత్వంపై వైసీపీ విమర్శలు హాస్యాస్పదం**

◆ **టీడీపీ చేపట్టిన విప్లవాత్మకమైన సంస్కరణలతోనే మైనారిటీలకు మేలు**

◆ **2025-2026 కు రూ.5434 కోట్ల బడ్జెట్ తో మైనారిటీల సంక్షేమానికి భారీ బడ్జెట్**

◆ **వైసీపీ విమర్శలపై నిప్పులు చెరిగిన మంత్రి ఫరూక్**

**అమరావతి, మహానాడు:**

రెండు నాలుకల ధోరణి తెలుగుదేశం పార్టీ రక్తంలోనే లేదని, టీడీపీ వ్యవస్థాపకుడు దివంగత ఎన్టీఆర్ హయాం నుండి, నేటి దార్శనిక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమం కోసం స్పష్టమైన విధానాలను తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం విలేఖర్లతో మాట్లాడారు. వక్ఫ్ సవరణ చట్టం ఆమోదం విషయంలో ముఖ్యమంత్రి సూచనతోనే బిల్లు ను కేంద్ర ప్రభుత్వం జేపిసికి పంపిందని, టీడీపీ సూచించిన సవరణలలో నాలుగింటిని ఆమోదించడం, ముస్లిం మైనార్టీల పక్షాన టీడీపీ స్పష్టమైన పోరాట నిబద్ధతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు.

రెండు నాలుకల ధోరణితో వక్ఫ్ బిల్లుకు లోక్ సభలో వ్యతిరేకించి, రాజ్యసభలో మద్దతుగా ఓటేసిన వైసీపీ, ఆ పార్టీ నాయకులు చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తుండడం హాస్యాస్పదంగా ఉందని ఫరూక్ ఎద్దేవా చేశారు. వక్ఫ్ బిల్లు విషయంలో తెలుగుదేశం పార్టీ అనుసరించిన విధానాలు, రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి చంద్రబాబు సారథ్యంలో ఇస్తున్న అత్యంత ప్రాధాన్యత, దేశంలోనే మైనార్టీల సంక్షేమానికి అత్యధిక బడ్జెట్ కేటాయించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందడానికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్పష్టమైన విధానాలను మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విశదీకరించారు. అంశాల వారీగా పలు ప్రశ్నలకు స్పష్టతతో కూడిన సమా



ధానాలను మంత్రి వెల్లడిస్తూ, టిడిపిపై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై ఘాటుగా స్పందించారు.

ఆల్ ఇండియా పర్సనల్ లో బోర్డు వారు వివిధ జమాత్ ల పెద్దలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, మైనార్టీ హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం కల్పించాల్సిందిగా కోరారు. నేను ముఖ్యమంత్రిని వారి విజ్ఞప్తి గురించి తెలపగా వెంటనే అంగీకరించి వారితో సమావేశమై వారి అభిప్రాయాలను చంద్రబాబు తెలుసుకున్నారని తెలిపారు.

సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ లో కానీ, వక్ఫ్ బోర్డుల్లో కానీ, అధికారులను మినహాయించి, మిగతా సభ్యులలో కనీసం ఇద్దరు నాన్ - ముస్లిం సభ్యులు ఉండాలన్న నిబంధన. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు, మా పార్టీ పాలసీ అయిన "ఒక మతానికి సంబంధించిన మతపర విషయాలలో మరో మతం వారి జోక్యం తగదు" అనే పాలసీకి విరుద్ధం. దీనిపైన మేం చేసిన అభ్యంతరాలను ఎందుకో పరిగణలోకి తీసుకోలేదు. బహుశా ఇతర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అభ్యంతరాలు లేకపోవచ్చు. ఏది ఏమైనా వక్ఫ్ నిర్వహణ ముస్లింల చేతుల్లోనే ఉండేటట్లు మా ముఖ్యమంత్రి చూస్తారనే పూర్తి విశ్వాసం ఉంది.

**సత్తెనపల్లి రూరల్ మండలం నందిగామ, గుడిపూడిలలో మాతృశ్రీ అచ్చమాంబ పుల్లయ్య స్వామి వార్ల తిరణాల మహెూత్సవం శనివారం జరిగింది. ఈ ఉత్సవంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని, విశేష పూజలు చేశారు.**






## హనుమాన్ జయంతి శుభాకాంక్షలు

**- మంత్రి లోకేష్**

**అమరావతి, మహానాడు:** హనుమాన్ జయంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. శక్తి, భక్తి, ధైర్యం, సమయస్ఫూర్తికి ప్రతీక అయిన హనుమంతుడు మీకు ధైర్యాన్ని ప్రసాదించాలి. హనుమాన్ అనుగ్రహం ఎల్లప్పుడూ మీపై ఉంటూ, కష్టాలు తొలగించి, ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## వనజీవి రామయ్య మరణం బాధాకరం


◆ **మంత్రి లోకేష్**

**అమరావతి, మహానాడు:** "వృక్షో రక్షతి రక్షితః" అన్న ఆయన జీవన సందేశమే ఆయన జీవిత సారాంశం. చెట్లను మన వంశపారంపర్యంగా భావించి, వాటిని సంరక్షించడం ద్వారా మన భవిష్యత్తును కాపాడతామని చెప్పిన ఆయన, అసలైన పర్యావరణ యోధుడని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఆయన శ్రమ, త్యాగం వలన ఎన్నో వేల ఎకరాల అడవులు చిగురించాయి. పద్మశ్రీ అవార్డు ఆయన సేవలకు ఒక గుర్తింపు మాత్రమే, కానీ ఆయన చూపించిన మార్గం ఎన్నో తరాలకు ప్రేరణగా నిలుస్తుంది. మనందరం ఆయన చూపించిన మార్గాన్ని అనుసరిస్తేనే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.





కోట్ పల్లి, ధారూర్, వికారాబాద్ మండలాలలో ఈరోజు రూ. 173 కోట్ల విలువైన రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, సంక్షేమ పథకాల కార్యక్రమాలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్



హనుమాన్ జయంతి సందర్భంగా కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ కవిత



తిరుమల స్వామి వారి గోపురం పై పౌర్ణమి కనువిందు
విమాన గోపుర శిఖరం పై మణిబింబంల చంద్రుడు
భక్తులను ఆకట్టుకున్న అద్భుతం..

06

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 13, ఏప్రిల్ 2025

## భద్రాచలం పోలీస్ స్టేషన్‌పై ఏసీబీ దాడి!

**భద్రాచలం, మహానాడు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీఐ బి.రమేష్, కానిస్టేబుల్ సిహెచ్.రామారావు, మరో వ్యక్తి కార్తీక్ పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. అవినీతి నిరోధక శాఖ డిఎస్పి వై.రమేష్ విలేకర్ల సమావేశంలో వెల్లడించిన వివరాలివి. మార్చి 19 తేదీన బూర్గం పాడు నుండి భద్రాచలం వైపుగా మొరం తరలిస్తున్న ఒక వాహనాన్ని భద్రాచలం పోలీసులు అడ్డగించి స్టేషన్ కి తీసుకువచ్చారని తెలిపారు. ఆ వాహనంపై కేసు నమోదు చేయకుండా, చట్టపరమైన చర్యలు లేకుండా విడుదల చేయ డానికి వాహనం యజమాని నుండి కానిస్టేబుల్ రామారావు రూ.30వేలు డిమాండ్ చేసినట్టు వెల్లడించారు.

యజమాని అంత డబ్బు ఇవ్వలేనని చెప్పడంతో తగ్గించి రూ.20వేలు ఇవ్వాలని, ఆ నగదును రామారావు స్నేహితుడైన కార్తిక్ అనే వ్యక్తిని భద్రాచలం పోలీస్ స్టేషన్ వద్దకు పిలిపించి అక్కడే ఫిర్యాదు దారుడైన వాహనం యజమాని నుండి రూ.20వేలు లంచం ఫోన్ పే చేయించినట్టు తెలిపారు. కాగా ఏసీబీ అధికారులు ఇన్‌స్పెక్టర్ బి.రమేష్, కానిస్టేబుల్ సి.హెచ్. రామారావు, ప్రైవేట్ వ్యక్తి డి.కార్తీక్ లను విచారించగా కానిస్టేబుల్ రామారావు సిఐ రమేష్ ఆదేశాల మేరకే ఫిర్యాదు దారుడు నుండి 20వేల రూపాయలు తీసుకున్నట్లు విచారణలో తెలిసిందని డిఎస్పి రమేష్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆ ముగ్గురిపై క్రిమినల్ దుష్ప్రవర్తన కేసు నమోదు చేసినట్టు ఏసీబీ అధికారులు మీడియా సమావేశంలో తెలిపారు.

## 'శుభాకాంక్ష'తో ఉచిత సర్వీసు

- ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త లక్ష్యం
- ఎమ్మెస్ ఎంఇలతో నిరుద్యోగులకు స్వయం ఉపాధి.
- కోనసీమ పారిశ్రామికాభివృద్ధికి తొలి అడుగు
- ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించిన మంత్రి సుభాష్



**మండపేట, మహానాడు:** రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపి, ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం మండపేట నియోజకవర్గం చెళ్లూరులో చిన్న సూక్ష్మ మధ్యతరగతి ( ఎం ఎస్ ఎం ఈ) ద్వారా ఏర్పాటుచేసిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను మంత్రి ప్రారంభించారు. చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు(ఎమ్మెస్ ఎంఈ)ల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ యువతను ప్రోత్సహించి వారి ద్వారా పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తొలిసారిగా ఈ ప్రాజెక్టు ఈరోజు ప్రారంభించామన్నారు. ఒక పక్క ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియ చేపడుతూనే మరో ప్రక్క నిరుద్యోగులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

రాష్ట్రంలో ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. పురుషులతో పాటు సమానంగా ఏడాదికి లక్షా 75 వేల మంది మహిళ పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. చిన్న, సూక్ష్మ, మధ్యతరహా ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు 32 మంది ముందుకు రాగా, తొలి పరిశ్రమగా స్నాకేత్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను ప్రారంభించామన్నారు. పరిశ్రమలు ఎలా ప్రారంభించాలి అనే వారి కోసం 'శుభాకాంక్ష' వేదిక టీమ్ ఏర్పాటుచేసి పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సర్వీసును ఉచితంగా అందిస్తున్నామన్నారు. పరిశ్రమలు స్థాపించాలనే ఆలోచన ఉండి, ఆర్థిక స్తోమత లేని వారికి "శుభాకాంక్ష" టీమ్ సభ్యులు అందుబాటులో ఉండి, పరిశ్రమల ఏర్పాటు, రుణం పొందే విధానం ఇతర వివరాలు అందిస్తారన్నారు.

రామచంద్రపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేసి పరిశ్రమలు ఏర్పాటుపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పారిశ్రామిక పునరుజ్జీవన దిశగా అడుగులు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమ ఏర్పాటు ద్వారా పదిమందికి ఉపాధి కల్పించడం అభినందనీయమని మంత్రి సుభాష్ యూనిట్ నిర్వాహకులను అభినందించారు. ప్రాజెక్ట్ ఏర్పాటుకు సహకరించిన గీతార్థా టాక్స్ కన్సల్టింగ్ వ్యవస్థాపకుడు మణికంఠ, టీం సభ్యులను మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







## ఆ వైసీపీ వ్యక్తి లారీల దొంగ!

- ఆపై హైదరాబాద్ తరలింపు
- న్యాయం చేయాలని టీడీపీ గ్రీవెన్స్‌లో బాధితుడు ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన నేతలు పిల్లి మాణిక్యరావు, గోనుగుంట్ల కోటేశ్వరరావు

**ఎన్టీఆర్ జిల్లా:** ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం శ్రామిక నగర్ కు చెందిన వల్లెపు కనకయ్య శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావులకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. వైసీపీకి చెందిన రాజోలి మణికంఠారెడ్డి అనే వ్యక్తి తన రెండు లారీలను దొంగిలించి హైదరాబాద్ కు తరలించాడని ఫిర్యాదు చేశారు. అతనిపై చర్యలు తీసుకొని లారీలను రప్పించాలని విజ్ఞప్తి చేశాడు. ఈమేరకు అర్జీలు స్వీకరించిన నేతలు సంబంధిత అధికార్లతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

- పశ్చిమ గోదావరి జిల్లా కాళ్లమండలానికి చెందిన విజయలక్ష్మి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తనకు ఉన్న ఆరు సెంట్ల స్థలంలో ఒక సెంటును కోరుకొండ నాగు, మరోసెంటును కొల్లి మురళీకృష్ణలు ఆక్రమించుకొని తనపై దాడి చేశారని.. వారి నుండి తన స్థలాన్ని విడిపించి న్యాయం చేయాలని ఆమె నేతలకు విజ్ఞప్తి చేశారు.
- ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం వెల్లంకి గ్రామానికి చెందిన కుర్రా కోటి రామయ్య గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. భూ విషయంలో కుర్రా సంగమేశ్వరరావు, తలసాని మణికంఠ, చింతల కృష్ణారావులు తమను చంపుతామని బెదిరిస్తున్నారని.. వారిపై చర్యలు తీసుకొని తమకు ప్రాణ రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
- కృష్ణా జిల్లా పెనమలూరు మండలానికి చెందిన అన్నపురెడ్డి వెంకటయ్య గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు గుంటూరు జిల్లా చినకాకాని పరిధిలో పొలం ఉందని.. దానికి ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.
- కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జిరాళ్ల గ్రామానికి చెందిన చౌట మంగమ్మ గ్రీవన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గత వైసీపీ ప్రభుత్వంలో కరోనా పేరుతో తన భర్తపై రాజకీయ కక్షతో కావాలని దాడి చేసిన వైసీపీ సర్పంచ్.. వాలంటీర్లపై చర్యలు తీసుకోవాలని అప్పటి నుండి పోలీసుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు.
- గుంటూరు జిల్లా గుంటూరుకు చెందిన ద్రౌపతి గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పట్టపగలే చైన్ దొంగతనం జరిగి అది సీసీ కెమెరాలో రికార్డ్ అయినా.. పోయిన బంగారాన్ని నేటికి పోలీసులు రికవరీ చేయలేదని... దయ చేసి త్వరగా దొంగను పట్టుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
- పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన అనమాల రత్తయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ వీధిలో నెలకొన్న డ్రైన్ సమస్యను పరిష్కరించాలని.. అలాగే వర్షపు నీరు... డ్రైన్ నీరు వెళ్లకుండా రోడ్లపై అడ్డంగా కట్టిన కట్టలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.












## తెలంగాణలో మహిళలకు ప్రత్యేక పారిశ్రామిక పార్కులు

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్, మహానాడు:** ప్రతి నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం హైటెక్స్‌లో జూన్ 12 నుంచి 14 వరకు నిర్వహించనున్న "ఫుడ్ ఏ ఫెయిర్" రెండో ఎడిషన్ బ్రోచర్ ను ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

రాష్ట్ర ప్రభుత్వం, హైటెక్స్ ఎగ్జిబిషన్స్, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఆహార ఉత్పత్తిదారులు, ఆహార శుద్ధి నిపుణులు, ప్యాకేజింగ్ ఇండస్ట్రీ నిపుణులు, చెఫ్స్ తదితరులు ఈ ప్రదర్శనలో పాల్గొని వివిధ అంశాలపై మేధోపర చర్చలు చేస్తారన్నారు. ఐటీ, ఫార్మా మాదిరిగానే వ్యవసాయ, వ్యవసాయాధారిత పరిశ్రమల రంగంలోనూ తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలపడం తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో అనుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు.

ఇప్పటికే ఈ రంగంలో రూ.16వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 7150 ఎకరాల్లో 14 స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్స్ ఉన్నాయని, రాబోయే రోజుల్లో టైర్ 2, టైర్ 3 నగరాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రాధాన్యమిస్తామన్నారు.

ఇప్పటికే రాష్ట్రంలో 6,800కు పైగా మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఉన్నాయని, కొత్తగా ఏర్పాటు చేసే ఔత్సాహికులకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ కమిషనర్ మల్సూర్, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ డైరెక్టర్ అఖిల్, "ఫుడ్ ఏ ఫెయిర్" నిర్వాహకులు శ్రీకాంత్, టీజీ శ్రీకాంత్, విశాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఉగ్రవాదిని తెచ్చిన జెట్ అద్దె రూ.4 కోట్లు!

**ఢిల్లీ:** ముంబై ఉగ్రదాడి నిందితుడు తహవూర్ రాణాను అమెరికా నుంచి తీసుకొచ్చేందుకు ఎన్ఐఏ గల్ఫ్ స్ట్రీమ్ జి550 జెట్‌ను ఉపయోగించింది. ఆగకుండా 12,500 కి.మీ. ప్రయాణించే సామర్థ్యం దీనికి ఉంది. ఇందులో 19 మంది ప్రయాణించవచ్చు. ఈ జెట్ విలువ దాదాపు రూ.500-600కోట్లు కాగా భారత్ రూ.4 కోట్లు రెంట్ చెల్లించినట్టు తెలుస్తోంది. విశాలమైన క్యాబిన్లు, పటిష్ఠ భద్రత కలిగిన ఈ విమానాన్ని ప్రభుత్వాధినేతలు, బిలియనీర్లు ఎక్కువగా వినియోగిస్తారు.




## భూమన తన ఆరోపణలు నిరూపిస్తే.. నా పదవులకు రాజీనామా చేస్తా..

- అవాస్తవాలైతే మీరు రాజకీయ సన్యాసం తీసుకునే దమ్ముందా?
- టీటీడీ గోశాలకు వచ్చి తనిఖీ చేసుకోండి
- అసత్య ఆరోపణలతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి
- జగన్ ఏనాడూ హిందూధర్మాన్ని గౌరవించలేదు, ఆచరించలేదు
- ఐదేళ్లపాటు భూమన, వైవీ సుబ్బారెడ్డి తిరుపతిని దోచుకున్నారు
- భూమన వ్యాఖ్యలపై తిరుమల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నాం
- భూమన వ్యాఖ్యలను ఖండించి మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

**అనంతపురం, మహానాడు:**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలను టీటీడీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి దెబ్బతీశారని మడకశిర శాసన సభ్యుడు, టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎం.ఎస్.రాజు అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో టీటీడీ పవిత్రతను మంటగలిపారని, శ్రీవారి భక్తులు వైసీపీ పాలనను అసహ్యించుకున్నారని వ్యాఖ్యానించారు. టీటీడీ గోశాలలో వంద గోవులు మృతిచెందాయని భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేసి టీటీడీ పవిత్రతను దెబ్బతీయాలను ప్రయత్నం చేయడం శ్రీవారి భక్తులను అవమానించడమేనని తెలిపారు. శ్రీవారిని అడ్డుపెట్టుకుని టీటీడీని అడ్డగోలుగా దోచుకుని, శ్రీవారి సంపదను కొల్లగొట్టి, రోజుకు వందలాది టిక్కెట్లను అమ్ముకుని, ఎర్రచందనం స్మగ్లింగ్ చేసిన భూమన కరుణాకర్ రెడ్డి నేడు హిందూధర్మం, సనాతన ధర్మం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అనంతపురంలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎం.ఎస్.రాజు మాట్లాడారు.

భూమన కరుణాకర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి టీటీడీని అప్రతిష్ఠపాల్జేసే విధంగా, మతవిద్వేషాలను రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యానించారు. టీటీడీ గోశాలలో వందకు పైగా గోవులు మృతిచెందాయని అసత్య ఆరోపణలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక టీటీడీ పవిత్రతను దెబ్బతీయాలని భూమన ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారన్నారు. ఆయన ఇంకా, ఏమన్నారంటే.. గత ఐదేళ్లలో టీటీడీ ప్రతిష్ఠకు భంగం కలిగింది, భక్తులు ఛీదరించుకునేలా భూమన, వైవీ సుబ్బారెడ్డి వ్యవహరించారు. అనేక అవకతవకలు, కుంభకోణాలు, డాలర్ల మాయం, టిక్కెట్లు అడ్డగోలుగా అమ్ముకుని కోట్లు ఆర్జించడం వంటి చర్యలకు పాల్పడ్డారు. బీఆర్ నాయుడు నాయకత్వం, సీఎం సూచనలు, సలహాల మేరకు టీటీడీ పరువు, ప్రతిష్ఠలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నారు. భక్తులకు అనేక సౌకర్యాలు మెరుగుపరుస్తున్నాం. భూమన ప్రెస్ మీట్ లో చూపించిన మృతిచెందిన గోవుల ఫోటోలు టీటీడీ గోశాలకు చెందినవి కావు. నిన్న గోశాలను సందర్శించిన భక్తులు గోశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈవో, ఏఈవో, చైర్మన్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గోవుల యోగక్షేమాలు చూసేందుకు 266 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. జనన, మరణాల లెక్కలను కరుణాకరరెడ్డి వస్తే చూపిస్తాం. జియో ట్యాగింగ్ లేదని చెప్పిన భూమన వస్తే మేం కళ్లకు కట్టినట్లు చూపిస్తాం. ఒంటిమిట్ట కోదండరాముడి కల్యాణం అంగరంగ వైభవంగా జరగడాన్ని చూసి వైసీపీ నేతలు జీర్ణించుకోలేక భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా అసత్య ఆరోపణలు చేశారు. వైసీపీ నేతలకు కులాలు, మతాలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం అలవాటే...



తిరుమల కొండపై నల్లరాయి తప్ప ఏమీ లేదు, దాన్ని పెకిలిస్తాను, నల్లరాయికి మొక్కాల్సిన అవసరం లేదు, చెప్పులు వేస్తాను అని అన్న భూమనకు శ్రీవారిపై భక్తి ఉందా? ఇతను ఈరోజు సనాతన ధర్మం, హిందూధర్మం, ఆధ్యాత్మికంగా మాట్లాడడం భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే. టీటీడీ చైర్మన్ గా పనిచేసిన భూమన దేవుడిని అడ్డుపెట్టి డబ్బులు సంపాదించారు. చైర్మన్ స్థానంలో ఉండి రోజుకు కొన్ని వందల టిక్కెట్లు అమ్ముకున్నారు. అక్రమాలకు పాల్పడ్డారు. భూమన, భూమన కొడుకు చిత్తూరు జిల్లాలో ఎర్రచందనం స్మగ్లింగ్ ఓ వైపు, శ్రీవారిని అడ్డుపెట్టి టీటీడీని కొల్లగొట్టారు. జగన్మోహన్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి తమ కుటుంబాల్లో జరిగే కార్యక్రమాలను ఏ మత సాంప్రదాయంలో చేశారో సమాధానం చెప్పాలి. నేటికీ ఇతర మతాల సాంప్రదాయంలోనే నడుస్తున్నారు.

జగన్ సీఎంగా ఉన్నప్పుడు టీటీడీ ఎంత అప్రతిష్ఠపాలైందో భక్తులే వీడియోలలో చెప్పారు. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రక్షాళన మొదలుపెట్టాం, సామాన్య భక్తులకు శ్రీవారిని అందుబాటులోకి తెచ్చాం. వైసీపీ పాలనలో టీటీడీలో తెచ్చిన మార్పులు ఏంటి? భక్తుల సౌకర్యాల కోసం ఏమైనా మార్పులు తెచ్చారా? లేదు. టీటీడీలో తెచ్చిన సంస్కరణలన్నీ ఎన్టీఆర్, చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు తీసుకున్నవే... లేనిపోని కుట్రలు, కుతంత్రాలతో టీటీడీపై అసత్య ప్రచారాలను భూమన చేస్తున్నారు, భక్తులను అయోమయానికి గురిచేయడం దారుణం. భూమన వ్యాఖ్యలపై తిరుమల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నాం. కనీసం రానున్న కాలంలో అయినా భూమన టీటీడీ గురించి మాట్లాడే ముందు నాలుక దగ్గరపెట్టుకుని మాట్లాడాలి.

శుక్రవారం ప్రెస్ మీట్ పెట్టి, ఆ వీడియోను శనివారం భూమున ఎందుకు డిలీట్ చేశాడు? టీటీడీ గోశాలలో ఆవులు చనిపోయిన విషయాన్ని భూమన నిరూపించే దమ్ముందా? నిరూపిస్తే నేను టీటీడీ మెంబర్ పదవి, మడకశిర శాసన సభ్యుడి పదవికి రాజీనామా చేస్తాం...నిరూపించలేకపోతే భూమన రాజకీయ సన్యాసం చేస్తాడా? వైసీపీ వాళ్లు టీటీడీపై చేస్తున్న ఆరోపణలు, అసత్య ప్రచారాలను భక్తులెవరూ నమ్మవద్దని, వైసీపీ నేతలు చెప్పిన విధంగా టీటీడీలో ఎప్పటికీ జరగవు. చంద్రబాబు హిందువులతో పాటు ఇతర మతాలకు చెందిన వారిని కూడా అంతే గౌరవిస్తారు, ప్రేమిస్తారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ఏనాడైనా ఒంటిమిట్ట కోదండరామాలయంలోసతీసమేతంగా పట్టువస్త్రాలు సమర్పించాడా? హిందూసాంప్రదాయా లను గౌరవించారా?

ఒంటిమిట్టను మరో భద్రాచలం చేయాలని చంద్రబాబు భావిస్తే, దాని విలువను జగన్ దిగజార్చాలని ప్రయత్నించాడు. జగన్ పాలనలో అనేక క్రైస్తవ మిషనరీలు, పాస్టర్లపై దాడులు, హత్యలు జరిగాయి, ఆస్తులు దోపిడీకి గురయ్యాయి. చంద్రబాబు పాలనలో అన్ని మతాలను గౌరవించారు.




## 30 నుంచి చార్ ధామ్ యాత్ర ప్రారంభం

**ఢిల్లీ:** హిందూ యాత్రలలో అత్యంత పవిత్రమైనది చార్‌ధామ్ యాత్ర. హిమాలయ పర్వతాల్లో ఉన్న యమునోత్రి, గంగోత్రి, కేదారనాథ్, బద్రీనాథ్ ఆలయాలను సందర్శించేందుకు భక్తులు ఈ యాత్ర చేస్తారు. ఈ యాత్ర మళ్ళీ ఈనెల 30 నుంచి ప్రారంభం కానుంది. ఈ యాత్రలో పాల్గొనాలనుకుంటే అధికారిక వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలి. ఇంకా డెహ్రాడూన్, హరిద్వార్, గుప్తకాశి, సోన్‌ప్రయాగ్ కేంద్రాలలో ఆఫ్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని అధికారులు సూచించారు.

## సీఎం చంద్రబాబు సంతకం ఫోర్జరీ, అధికారిపై కేసు

**అమరావతి, మహానాడు:** అనంతపురం(డి) గుత్తి సబ్ డివిజినల్ కార్యాలయంలో సీనియర్ ఇన్స్పెక్టర్ సతీశ్ కుమార్ సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్న సంతకాలను ఫోర్జరీ చేశారు. దీంతో అతనిపై అధికారులు కేసు నమోదు చేశారు. గతేడాది ఎన్నికల సమయంలో షేర్ మార్కెట్ పనులు చేసుకుంటూ అతను విధులకు గైర్హాజరయ్యారు. దీంతో అతనిపై చర్యలకు ఆ శాఖ కమిషనర్ ఆదేశించారు. దీని నుంచి తప్పించుకునేందుకు సీఎం, మంత్రి పేర్లతో సిఫారసు లేఖ తయారుచేసి సతీశ్ దొరికిపోయారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 13, ఏప్రిల్ 2025 ||





విజయవాడ భవానీపురంలో సర్ ఆర్థర్ కాటన్ హై స్కూల్ 35వ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు




## లోక్‌సభ ఎన్నికల్లో అంబేద్కర్ పోటీ చేస్తే కాంగ్రెస్ ఓడించింది

- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ

**విజయవాడ, మహానాడు:** అంబేద్కర్ స్ఫూర్తితో బూత్ లెవల్‌లో కార్యక్రమాలు చేపట్టాం.. ఈనెల 14 ఆయన జయంతిని పురస్కరించుకుని ఘన నివాళులర్పించాం.. అంబేద్కర్ సమసమాజ స్థాపన కోసం కృషి చేశారు... అన్ని వర్గాల వారికి సమాన న్యాయం అందించడం ఆయన లక్ష్యం.. అదే ఆదర్శంగా బీజేపీ ప్రజల కోసం పనిచేస్తోందని ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం అంబేద్కర్ జయంతితోపాటు నిర్వహణ కార్యశాల జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ, పురందేశ్వరి పాల్గొన్నారు. పురందేశ్వరి మాట్లాడుతూ 2014లో బీజేపీపై విష ప్రచారం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగం మారుస్తారని దుష్ప్రచారం చేశారు.

నిజానికి అంబేద్కర్‌కు గౌరవించి సమున్నత స్థానం కల్పించింది బీజేపీనే. ఆయన్ను గతంలో అవమానించి, రాజీనామా చేసేలా చేసిన చరిత్ర ఎవరిదో అందరికీ తెలుసు.. భారతరత్న ఇచ్చినా, పార్లమెంటు లోచిత్ర పటం పెట్టినా, ఐదు ప్రాంతాలను పంచ్ తీర్ధ్ గా , ఆయన నివాసాన్ని బీజేపీ అభివృద్ధి చేసిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ముస్లిం లకు నాలుగు శాతం రిజర్వేషన్ కోసం రాజ్యాంగం మారుస్తామని డికె శివకుమార్ చెప్పడం సరికాదు.. భారత రాజ్యాంగం వల్లే బీసీగా ఉన్న నేను ప్రధాని గా అయ్యా నని మోడీ చెప్పారు.. ఈ అంశాల ను ప్రజలకు వివరించేందుకు సమావేశం ఏర్పాటు చేశామన్నారు.

ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి వేడుకలు 13వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నిర్వహించాలని బీజేపీ పార్టీ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీజేపీ పై అనేక ఆరోపణలు చేసింది. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని అబద్ధపు ప్రచారాలు చేసినా వాటిని ప్రజలు తిప్పి కొట్టారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని ఎన్నో సార్లు అవమానపరిచారు. అంబేద్కర్ ఆశయాలకి తూట్లు పొడిచిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ అని ప్రజలందరు గమనించారన్నారు. ఆమె ఇంకా ఏమన్నారంటే.. ప్రజా హితం, దేశ హితం కోసం బీజేపీ రాజ్యాంగ సవరణలు జరిగాయి.

కాంగ్రెస్ మాత్రం ప్రజల్లోకి అబద్ధపు ప్రచారాన్ని చేస్తున్నా వాటిని ప్రజలు తిప్పికొడుతున్నారు. లోకసభ ఎన్నికల్లో అంబేద్కర్ పోటీ చేస్తే కాంగ్రెస్ పార్టీ ఓడించింది. అలాగే నెహ్రూ సైతం అంబేద్కర్‌ని ఓడించాలని పిలుపు నిచ్చారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశ అభివృద్ధి ధ్యేయంగా అంబేద్కర్ స్ఫూర్తి లక్ష్యంతో బీజేపీ పని చేస్తోంది. అంబేద్కర్ ఆశయాలని, స్ఫూర్తిని తెలిపేందుకు ప్రతి గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రజల్లోకి వాస్తవాలని బీజేపీ తీసుకెళుంది. అంబేద్కర్ ని కాంగ్రెస్ పార్టీ ఏవిధంగా మోసం చేసింది ఏవిధంగా ఆశయాలకి తూట్లు పొడిచారో ఆ విధానాన్ని అందరికి తెలియచేస్తాం.

ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమ, ఆర్ డివిల్సన్, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లు ప్రమాదం

- మోడీ నియంత పాలనతో ప్రజలు అతలాకుతలం..
- తెలుగు ప్రజలకు మూడు నామాలు పెట్టిన చంద్రబాబు
- రంగుల మారుస్తున్న పవన్‌కళ్యాణ్...
- సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ

**విజయవాడ:** పార్లమెంట్‌లో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు దేశానికి చాలా ప్రమాదకరమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పష్టం చేశారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా చేడుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం నగర సమితి ఆధ్వర్యంలో విజయవాడలోని పంజాసెంటర్ నందు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. మైనార్టీ హక్కులను పరిరక్షించాలని మైనార్టీ నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేపట్టారు.

ఈ సందర్భంగా కె నారాయణ మాట్లాడుతూ .. రాబోవు రోజుల్లో ప్రాంతీయ పార్టీలు కనుమరుగయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని దీనిపై బీజేపీ పాలకులు దృష్టి పెట్టారని తెలిపారు. ఇందులో భాగంగా అన్ని రాజ్యంగ వ్యవస్థలపై ఆధిపత్యాన్ని చలాయిస్తున్నారని చెప్పారు. ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లు ఆమోదంపై చంద్రబాబునాయుడు మూడు సూచనలు చేశానని చెబుతున్నాడని, సెక్యూలరని అని చెప్పుకునే ఆయన ఆ మూడు సూచనలు ఏమిటీని స్పష్టంగా తెలుగు ప్రజలకు చెప్పాలన్నారు.

రాష్ట్ర ప్రజలకు మూడు నామాలు పెట్టిన చంద్రబాబు బోగస్ మాటాలు ఆపాలని సూచించారు. అన్ని అంశాలలో మోడీకి సమోర్దు చేస్తామనని చెప్పడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగం సవాల్ లో భాగంగా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ బీజేపీకి లొంగిపోయారని రాబోవు రోజుల్లో దేశాన్ని గుప్పెట్లో పెట్టుకుని ప్రమాదం ఏర్పడందని అన్నారు. దేశంలో లౌకిక వ్యవస్థపై చేస్తూన్న దాడిలో ఎవరు మిగిలే పరిస్థితిలేదని, ప్రస్తుతానికి పవన్ కళ్యాణ్ మిగలవచ్చని ఇప్పటకే అనేక రంగులు మార్చాడు చేగువేవా నుంచి సావర్కర్ వరకు ఉసరవెల్లిలా రంగులు మారుస్తున్నాడు.



తాత్కాలికంగా మోడీ ,అమితిషా భూజాన పెట్టుకుంటే పవన్ పొంగిపోతున్నాడని ఇది కేవలం తాత్కాలికమేనని అన్నారు.బీజేపీకి మద్ధతు తెలుపుతున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఇప్పకైన మారాలని లేనిపక్షంలో రాష్ట్రం ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు.

అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదంతో దేశ వ్యాప్తంగా బీజేపీ పాలకులు చిచ్చుపెట్టారని మండిపడ్డారు. ఇప్పటికే వెస్ట్ బెంగాల్‌లో హింసాత్మకమైన సంఘటనలు చోటుచేసుకున్నాయని దేశంలోని మైనార్టీలందరూ రోడ్లపైకి వచ్చి నిరసనలు చేపట్టే పరిస్థితి వచ్చిందన్నారు. కేవలం మైనార్టీలకు మాత్రమే చెందిన అంశం కాదని ఇది రాజ్యాంగపైన పాలకు దాడి చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగం ఆర్టికల్ 25,26 ప్రకారం ఏ మతమైన, సంస్థల వ్యవహారాలు, పలు కార్యక్రమాల్లో జోక్యం చేసుకోవద్దని చాలా స్పష్టం చెబుతోందని అన్నారు.

ఇటీవల ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పత్రికలో క్రైస్తవ ఆస్తులపై పెద్ద ఆర్టికల్ వచ్చిందని దేశ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఆస్తులపై బీజేపీ పాలకుల దృష్టిపడిరదని ఆస్తులను స్వాధీనం చేసుకుని ఆధిపత్యం చెలాయించే అవకాశం ఉందన్నారు. కేవలం ముస్లింల ఆస్తులపై కాకుండా క్రైస్తవులు ఆస్తులను కబ్జా చేస్తారుని, ఆ తరువాత హిందువుల కోట్లాది ఆస్తులపై దృష్టి పెట్టి కబ్జా చేసి మత సంస్థలపై గుప్తాధిపాత్యం చెలాయించడానికి ఎన్డీఏ ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లుపై మూడు సవరణలు ఇచ్చామని చంద్రబాబునాయుడు చాలా గొప్పగా చెప్పుకుంటున్నాడని ఇచ్చిన సవరణలు కేంద్రం ఆమోదంచలేదని అన్నారు. ఇచ్చిన సవరణలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రధాన పార్టీల్కెన టీడీపీ, వైసీపీ, జనసేన రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాయని మోడీకి ఈ మూడు పార్టీ నాయకులు బయపడుతున్నారని అన్నారు. పార్లమెంట్‌లో బిల్లును వైసీపీ వ్యతిరేకించిదని సంతోషించామని సవరణ బిల్లు రాజ్యసభలోకి వస్తే వైసీపీ చేతులు ఎత్తేసిందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజ్యాసామ్యవాదులు, లౌకికవాదులు , మైనార్టీలందరు కమ్యూనిస్టులకు, కార్రగెస్ పార్టీల తరపున నిలబడాలని రాబోవు రోజుల్లో ఈ దేశాన్ని కాపాడుకునేందుకు ఇండియా కూటమికి మద్దతు పలకాలని కోరారు.

భారత కమ్యూనిస్టు పార్టీ దేశ వ్యాప్తంగా చేపట్టిన నిరసనలతో కేంద్రం దిగిరాకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు.

ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ నగర సమితి కార్యదర్శి జి కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, ఇన్సఫ్ నాయకులు ఎస్.కె అప్సర్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు బుట్టి రాయప్ప, తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణారావు, కార్యవర్గ సభ్యులు రమణ బాబు,సింగ రాజు సాంబశివరావు, స్థానిక పార్టీ నాయకులు పైడి కత్తుల రాము, బోరా రామకృష్ణ, ముగేషన్ రాము, .సిద్ధిక్ తిప్పబతుల వెంకటేశ్వరరావు, డి. రమణమ్మ, గుడెల జనార్దన్, భాషా తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జీవితాన్ని సంకీర్తనగా మలుచుకున్న భాగ్యశాలి గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్

- సంకీర్తనల స్వరకల్పనను ఆధ్యాత్మిక యజ్ఞంలా భావించారు
- ఫలాపేక్ష రహితంగా ఆయన పని చేశారు
- యువతరం ఆయన జీవితం నుంచి స్ఫూర్తిని పొందాలి
- పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు
- తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ కు నివాళులు

**తిరుపతి:** సంకీర్తనలను స్వరపరచడాన్ని ఓ వృత్తిగా గాక, జీవితాన్నే సంకీర్తనగా మలచుకుని, శ్రీ వారి సేవలో జీవితాన్ని ధన్యం చేసుకున్న భాగ్యశాలి గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ అని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. శనివారం తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో జరిగిన గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ సంస్మరణ సభలో ఆయన పాల్గొని నివాళులర్పించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ “సంపదను చాలా మంది రూపాయల్లో కొలిస్తే, బాలకృష్ణ ప్రసాద్ స్వరాల్లో కొలుచుకున్నారు.

అన్నమయ్య సంకీర్తనా ప్రాజెక్టు ద్వారా శ్రీవారి ఆస్థాన గాయకుడిగా నియమితులై, స్వామివారి సేవలో జీవితాన్ని ధన్యం చేసుకున్నారు.” అని చెప్పారు.

తెలుగునాట వారి ముఖపరిచయం లేని వ్యక్తులు ఉన్నారేమో గానీ, వారి గాత్ర పరిచయం లేనివారు లేరనటం అతిశయోక్తి కాదన్నారు. తిరుమల శ్రీనివాసుని కృపతో 16 ఏళ్ళ వయసులోనే అన్నమయ్య సంకీర్తనా స్వర యజ్ఞాన్ని బాలకృష్ణ ప్రసాద్ ప్రారంభించారని గుర్తు చేశారు. ఓ ఆధ్యాత్మిక యజ్ఞంలా అన్నమయ్య కీర్తనల స్వర రచనను వారు ముందుకు తీసుకుపోయిన తీరు ఆదర్శనీయమైనది అన్నారు.

“గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ గళంలో తడిసిన ప్రతి పదమూ, భగవంతుని పాదాలకు స్వర పద్మాలుగా మారుతాయి. ఆ కీర్తనలను విన్న మనసులు ఆధ్యాత్మిక రసానుభూతికి లోనవుతాయి. అంతగా శ్రోతలను ఆకట్టుకున్న భాగ్యశాలి బాలకృష్ణ ప్రసాద్. నిత్యం ఉదయం నిద్ర లేవగానే అన్నమయ్య కీర్తనలతో నా ఉదయం ప్రారంభమౌతుంది. వారి అన్నమయ్య కీర్తనలు వింటూ ఉత్తేజాన్ని పొందుతాను. అలసట లేని రోజు కోసం వారి కీర్తనలు ఓ సంగీత ఔషధంలా పని చేస్తాయి. సానుకూల ఆలోచనలను పెంపొందింపజేస్తాయి. కీర్తనలను స్వరపరచడమే కాదు, అన్నమయ్య కీర్తనల్లోని సామాజిక బాధ్యతను ఇంటింటికీ చేరువ చేసేందుకు ఆయన ప్రయత్నించారు.

ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ అన్ని కీర్తనలు ప్రాణప్రదాలే అని చెబుతూ, సామాజిక బాధ్యతను బోధించే “అంతయు నీవే హరి పుండరీకాక్ష” కీర్తన గురించి వారు ప్రస్తావించారు. ఆ కీర్తన గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నదే నా ఆకాంక్ష. కులము, కలిమి, తలపు, నెలవు, తనువు, మనికి, వినికి, పుట్టుగు, ముందు వెనుకలు, నట్టనడుమ, చివరకు కొన ఊపిరి కూడా శ్రీహరే అన్నది ఈ కీర్తనలోని భావం. కుల వివక్షలు లేకుండా, అందరిలో భగవంతుణ్ని చూడగలగడమే నిజమైన భక్తి అన్నది ఈ కీర్తన నుంచి మనం గుర్తెరగాల్సిన సారాంశం.

సమాజంలో నేటికీ అక్కడక్కడా కనిపిస్తున్న వివక్షలకు వ్యతిరేకంగా యువతరం ముందుకు సాగాల్సిన కర్తవ్యబోధ ఈ కీర్తన ద్వారా అన్నమయ్య మనకు తెలియజేశారు. బాలకృష్ణ ప్రసాద్ మనసులోని మాట కూడా అదే. అందుకే వారికి ఇష్టమైన కీర్తన అనగానే, సామాజిక వివక్ష లేని సమాజం పట్ల వారి దృక్పథాన్ని తెలిపారు.” అని వెంకయ్య నాయుడు చెప్పారు.

బాలకృష్ణ ప్రసాద్ తో వ్యక్తిగతంగా తనకు, తన కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని చెప్పారు.

యువతరం బాలకృష్ణ ప్రసాద్ గారి జీవితం నుంచి స్ఫూర్తి పొందాలన్నారు. భగవద్గీతలో చెప్పినట్లు ఫలాపేక్షరహితంగా మన పనులు మనం నిర్వర్తిస్తే... ఫలితం దానంతట అదే వస్తుందన్నారు. తాను సైతం వ్యక్తిగతంగా జీవిత పర్యంతం ఇదే ఆచరణకు కట్టుబడ్డానని చెప్పారు.



బాలకృష్ణ ప్రసాద్ కూడా ఇదే మార్గంలో ముందుకు సాగారు.”వారు జీవితంలో ఏదీ కోరుకోలేదు. సంగీతం పట్ల శ్రద్ధ, శ్రీనివాసుని పట్ల భక్తి ప్రపత్తులు, అన్నమయ్య పట్ల అచంచల గౌరవంతో శ్రీనివాసుని సంకీర్తనా యజ్ఞాన్ని జీవిత పర్యంతం కొనసాగించారు. పేరు ప్రతిష్టల గురించి గానీ, ఇతర అంశాల గురించి గానీ ఆలోచించలేదు. తన పనిని తాను పూర్తి చేసుకుంటూ వెళ్ళారు. దీన్ని ఈతరం యువత ప్రేరణగా తీసుకోవాలి.” అని సూచించారు.

ఇటీవల సమాజంలో భక్తి పేరిట కొన్ని అనవసర నమ్మకాలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రతి చిన్న విషయానికి తిథులు చూసుకుంటున్నారంటూ మన పెద్దలు సూచించిన మార్గంలో నడవటంలో తప్పు లేదని, అదే సమయంలో మూఢంగా నమ్మకాలు పెంచుకోవడం మంచిది కాదని అన్నారు. “తిథుల కంటే విధులు ముఖ్యం” అన్నారు.



## ‘వనజీవి’ రామయ్య స్ఫూర్తిని కొనసాగిస్తాం

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**అమరావతి, మహానాడు:** పర్యావరణ పరిరక్షణ కోసం ఆరు దశాబ్దాలుగా అలుపెరుగని కృషి చేసి, సుమారు కోటి మొక్కలు నాటిన పద్మశ్రీ ‘వనజీవి’ రామయ్య కన్నుమూశారని తెలిసి చింతించాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. వృక్షో రక్షతి రక్షితః అనే పెద్దల మాటలోని వాస్తవాన్ని ప్రజలకు తెలియచేసేందుకు రామయ్య పడ్డ తపన సమాజానికి ఎంతో మేలు చేస్తోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తొలకరి చినుకులుపడగానే మొక్కలు నాటుతూ, విత్తనాలు జల్లుతూ పచ్చదనం పెంచడానికి రామయ్య, ఆయన సతీమణి చేసిన వన యజ్ఞం ఎన్నో తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందిస్తుంది. రామయ్య కి ఓ సందర్భంలో ప్రమాదం చోటు చేసుకొంటే ఆసుపత్రిలో ఉండగా పరామర్శించాను. అప్పుడు కూడా పర్యావరణ పరిరక్షణ గురించి మాట్లాడారు. రామయ్య స్ఫూర్తిని కొనసాగిస్తూ, పచ్చదనం పెంపునకు కృషి చేయడంతోపాటు... పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తాం. ‘వనజీవి’ రామయ్య కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

## మున్సిపల్ పాఠశాలకు కస్టమ్స్, జీఎస్టీ కమిషనర్ నరసింహారెడ్డి వితరణ

**గుంటూరు,మహానాడు:**

సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజంపై సానుకూల ప్రభావం చూపించడానికి కస్టమ్స్, జీఎస్టీ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఆ శాఖ కమిషనర్ సాధు నరసింహారెడ్డి అన్నారు. గుజ్జనగుండలోని మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలకు కస్టమ్స్, జీఎస్టీ కమిషనర్ నరసింహారెడ్డి సందర్శించి, పాఠశాల అభివృద్ధికి సహకారం అందించారు.

పాఠశాల భవనానికి పెయింటింగ్ కు అయ్యే ఖర్చును నగదు రూపంలో అందచేసారు. పాఠశాలకు ఐరన్ బీరువా, స్టాఫ్ టేబుల్స్, ఇరవై కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలకు అన్నీ సౌకర్యాలను కల్పించటంలో ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. విద్యతో పాటు మౌలిక సౌకర్యాలలో కూడా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దటానికి




సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వాలు చేస్తున్న కృషికి ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా భావించి, సహకారం అందించాలని సూచించారు. స్వచ్ఛ భారత్ అభియాన్ నిధుల ద్వారా కస్టమ్స్, జీఎస్టీ కమిషనరేట్లు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదుకోవటానికి తమ శాఖ ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పాఠశాలలోని సౌకర్యాలు పరిశీలించి భవిష్యత్‌లో అండగా నిలుస్తామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకారం అందించిన కమిషనర్ నరసింహారెడ్డిని పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. తొలుత కమిషనర్ విద్యార్థులతో వివిధ అంశాలపై చర్చించారు. ప్రధా నోపాధ్యాయులు బి. నరసింహారావు కమిషనర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.నరసింహారావు అధ్యాపకులు ఎం.భాస్కరరావు, కె.సుధారాణి జీఎస్టీ అధికారులు చీదేళ్ళ ఈశ్వర రావు, వరకుమార్, సాధిక్ ఆలీ, పూర్ణసాయి, కాకర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీసీలకు చంద్రబాబు ప్రభుత్వం మళ్లీ వెన్నుపోటు

- బిచ్చం వేస్తున్నట్లుగా ఒకటి, రెండు పథకాలు
- వైయస్సార్‌సీపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ

**రాజమహేంద్రవరం:** బీసీల పేరుతో సీఎం చంద్రబాబు మరోసారి మోసానికి తెర లేపారని, టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలకు అండగా ఉందంటూ ఏలూరు జిల్లా ఆగిరిపల్లి సమావేశంలో పచ్చి అబద్ధాలు చెప్పారని తూర్పు గోదావరి జిల్లా వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లు బోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ఆక్షేపించారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి పార్టీని కబ్జా చేసిన చంద్రబాబు, బీసీలను రాజకీయంగా అణగదొక్కడమే లక్ష్యంగా పని చేస్తున్నారని రాజమహేంద్రవరంలో ప్రెస్‌మీట్‌లో శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు.



బీసీలు ఎప్పటికీ కులవృత్తులకే పరిమితమై, స్థోమత లేని వర్గాలుగానే ఉండిపోవాలని మనస్ఫూర్తిగా నమ్మే వ్యక్తి సీఎం చంద్రబాబు. బీసీలు ఎదిగితే తనకు ప్రమాదం అని భావించే వ్యక్తి ఆయన. ఈ సమాజంలో బీసీలు కూడా అందరితో సమానంగా ఎదగాలని, అందుకు విద్య ఒక్కటే మార్గమని మహాత్మా జ్యోతిరావు పూలే నాడు భావించారు.

పురుషులతో పాటు స్త్రీలు కూడా ఎదిగితే సమాజం పురోగమిస్తుందని నమ్మారు. అలాంటి మహోన్నత వ్యక్తి జయంతి పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో బీసీల కుల వృత్తులు ప్రోత్సహించి వారిని అణగదొక్కాలన్న మనువాదాన్ని చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారు. అందుకే చంద్రబాబు, ఆయన పార్టీ నాడు, నేడు బీసీల వెన్ను విరుస్తోంది. గత ఏడాది నుంచి ఎందుకు అమ్మ ఒడి అమలు చేయడం లేదు. బీసీలకు ఎంతో ప్రయోజనకారిగా ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ (విద్యాదీవెన)ను ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారు. వేల కోట్ల బకాయిలు ఎందుకు పెడుతున్నారు. వసతి దీవెనను ఎందుకు ఆపేశారు?. విదేశీ విద్యా దీవెనకు ఎందుకు మంగళం పాడారు?

నాయీ బ్రాహ్మణులు, టైలర్లు, రజకుల వంటి కులవృత్తుల వారికి చేదోడు కింద ఏటా రూ.10వేల ఆర్థిక సాయం చేశాం. దాన్ని ఇప్పుడు ఎందుకు ఆపేశారు? 45 ఏళ్లు నిండిన మహిళలకు చేయూత ద్వారా నాలుగేళ్లలో రూ.75 వేలు సాయం చేశాం. చేనేతలకు నేతన్న నేస్తం కింద ఏటా రూ.24వేలు ఇచ్చాం. చేపలవేట నిషేధ సమయంలో మత్స్యకారులకు, ప్రత్యేకంగా మత్స్యకార భరోసా కింద సాయం చేశాం. సన్న, చిన్నకారు రైతుల్లో ఎక్కువ మంది బీసీలే. రైతు భరోసా ఇవ్వకుండా వారినీ మోసం చేశారు. ఇన్ని చేసిన మీరు, బీసీలను ఎలా ఉద్ధరించినట్లు? వారికి ఎలా మేలు చేస్తున్నట్లు?. పైగా బీసీల మీద వల్లమాలిన ప్రేమ ఉన్నట్టు నటించడం దౌర్భాగ్యం.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 13, ఏప్రిల్ 2025 ‖





## ‘అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి’కి అద్భుతమైన రెస్పాన్స్

హీరో ప్రదీప్ మాచిరాజు లేటెస్ట్ లాఫ్టర్ బ్లాక్ బస్టర్ ‘అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి’. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ %ఆ% మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటించింది. వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమాకి ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. అన్ని వర్గాల ప్రేక్షకులు అలరించి సినిమా సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. హీరో ప్రదీప్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఏప్రిల్ 11 మా జీవితంలో మర్చిపోలేని రోజు. మా చిత్రం అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ప్రేక్షకులు చూసిన రోజిది. ఫస్ట్ ఫ్రైమ్ నుంచి లాస్ట్ ఫ్రేం వరకు ప్రేక్షకుల పెదవులపై నవ్వు ఉంటుందని ప్రామిస్ చేశాను. ఆ ప్రామిస్ ని నిలబెట్టుకున్నాం. మీరు ఈ సినిమా చూస్తామని ప్రామిస్ చేశారు. మీ ప్రామిస్ నిలబెట్టుకుంటున్నందుకు థాంక్యూ సో మచ్. మైత్రి శశి మా టీం కి బిగ్గెస్ట్ స్ట్రెంత్. మా బ్యానర్ లో ఫస్ట్ సినిమా మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లో రిలీజ్ కావడం మాకు చాలా ఆనందంగా ఉంది. ప్రీమియర్స్ నుంచి సినిమాకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఉంది. ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. ఆడియన్స్ థియేటర్స్ లో నవ్వుతుంటే మా కడుపు నిండిపోయింది. థియేటర్స్ నుంచి బయటికి వస్తున్న ప్రతి ఒక్కరు ఫేస్ లో స్మైల్ ఉంది. ఇంత మంచి కథని తీసుకొచ్చిన మా డైరెక్టర్ నితిన్ భరత్ కి థాంక్యూ. ఇది బ్యూటిఫుల్ జర్నీ. మమ్మల్ని నమ్మి థియేటర్స్ కొచ్చి సినిమాని ఎంజాయ్ చేస్తున్న ప్రేక్షకులకు థాంక్యూ సో మచ్. సత్య శ్రీను ఈ సినిమాని వారి భుజాల మీద వేసుకుని నడిపించారు. ఆడియన్స్ ఇంతలా నవ్వుతున్నారంటే దానికి ముఖ్య కారణం సత్య అండ్ శ్రీను వాళ్ళు పెట్టిన ఇంట్రెస్ట్ ఎనర్జీ. సత్యతో త్రూ అవుట్ సినిమా చేయడం చాలా హ్యాపీగా ఉంది. బ్రహ్మానందంకి ఎన్నిసార్లు థాంక్స్ చెప్పినా తక్కువే. మేము అడగగానే చాలా పెద్ద మనసుతో ఆయన ఒప్పుకుని సినిమా చేశారు. ఆయన ఎంట్రీతో థియేటర్ దద్దరిల్లింది. ఆయన కాంట్రిబ్యూషన్ సినిమాని ఎక్కడికో తీసుకెళ్లింది. బ్రహ్మాజీ పాన్ ఇండియా ప్రభాకర్ గా అదరగొట్టారు. అలాగే మా బావకి పాత్రలో చేసిన వెన్నెల కిషోర్ కి థాంక్యు.

## ఏప్రిల్ 18న ‘డియర్ ఉమ’




తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా ‘డియర్ ఉమ’ అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు.డియర్ ఉమ ట్రైలర్‌ను గమనిస్తే.. సింగర్ అవ్వాలని ప్రయత్నించే హీరో.. డాక్టర్ అవ్వాలని హీరోయిన్.. రెండు వేర్వేరు లక్ష్యాలతో ఉన్న ఆ ఇద్దరూ కలవడం, ఆ తరువాత ప్రమాదం జరగడం, వైద్య రంగంలోని లోపాల్ని చూపుతూ సాగిన సీన్లు ఆద్యంతం ఆసక్తికరంగా ఉన్నాయి. ఇక హీరో హీరోయిన్ల మధ్య సన్నివేశాలు, హీరో యాక్షన్ సీక్వెన్స్‌లు, చివర్లో కార్పోరేట్ కబంద హస్తాల్లోంచి వైద్యరంగాన్ని బయటకు తీసుకురండి అంటూ హీరో చెప్పిన డైలాగ్‌ను చూస్తే మంచి సందేశాన్ని ఇవ్వబోతోన్నట్టుగా అర్థమవుతోంది. ట్రైలర్ లాంచ్ అనంతరం.. సుమయ రెడ్డి మాట్లాడుతూలి .. ‘ఓ మంచి కంటెంట్‌ను ఆడియెన్స్‌కు అందించాలని అనుకున్నాను. కథ రాస్తూ ఉండగా ఎంతో కంటెంట్ వచ్చేది. రాజేష్ గారితో నాకు ఎన్నో ఏళ్ల నుంచి పరిచయం ఉంది. ఆయన తన కథలన్నీ పక్కన పెట్టి నా కథ మీద దృష్టి పెట్టారు. అయితే నన్ను నమ్మి డబ్బులు పెట్టేందుకు ఏ నిర్మాత ముందుకు వస్తారా అని అనుకున్నాను. అప్పుడు మా అమ్మ నన్ను సపోర్ట్ చేశారు. నాకు సంగీతం చాలా ఇష్టం. రధన్ చేసిన అందాల రాక్షసి పాటలు చాలా ఇష్టం. అసలు రధన్ మా సినిమాని ఒప్పుకుంటారా? లేదా? అని అనుకున్నాను. కథ చెప్పిన వెంటనే ఆయన ఓకే అన్నారు అని అన్నారు.



## 25 న ‘సారంగపాణి జాతకం’

హీరో ప్రియదర్శి,దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి, నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ చాలా ఇష్టపడి చేసిన సినిమా ‘సారంగపాణి జాతకం‘. ఇంటిల్లిపాదినీ కడుపుబ్బా నవ్వించే వినోదాత్మక చిత్రమిది . యూత్ ను ఆకట్టుకునే క్రైమ్ కామెడీ అంశాలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ నెల 25 న సమ్మర్ కూల్ స్పెషల్‌గా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ “ మా శ్రీదేవి మూవీస్ పేరు ప్రఖ్యాతులు నిలబెట్టే సినిమా అవుతుంది. కంప్లీట్ ఎంటర్ టైనర్ తీయాలనే నా కోరిక ఈ సినిమా తో నెరవేరింది. ఫస్ట్ కాపీ తో సహా సినిమా రెడీ అయ్యింది. సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తి అయ్యాయి. ఈ నెల 25న మీకు రెట్టింపు ఆనందాన్ని కలిగించే విధంగా మా ‘సారంగ పాణి జాతకం‘థియేటర్లలో విడుదల కానుంది. నిజానికి 18న విడుదల చేద్దామనుకున్నాం. అయితే బయ్యర్ల సూచన మేరకు, మరిన్ని మంచి థియేటర్ల సౌలభ్యత కోసం 25న వస్తున్నాం. ’బలగం ‘, ‘35’, ‘కోర్టు’ సినిమాలతో ప్రియదర్శి రేంజ్ పెరిగింది. మిమ్మల్ని ఈ సినిమాతో 100 శాతం ఎంటర్‌టైన్ చేస్తారాయన. నా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభమైంది ఇంద్రగంటి మోహన కృష్ణ మూవీ ‘నాని జెంటిల్‌మన్’ . ఆ తర్వాత చక్కని ప్రేమకథతో, సుధీర్ బాబుతో ‘సమ్మోహనం’. ఈ రెండూ కూడా మంచి పేరు, సక్సెస్ తెచ్చాయి. ఇప్పుడు ఆ విజయాలను ‘సారంగపాణి జాతకం’ కొనసాగిస్తుంది. ఇలాంటి సినిమా చేసినందుకు నేను చాలా గర్వపడుతున్నాను.“ అని తెలిపారు.




మెగాస్టార్ చిరంజీవి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ విశ్వంభర. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఈ సంవత్సరం మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రాలలో ఒకటి. ఇప్పటికే పోస్టర్లు, టీజర్ భారీ అంచనాలను నెలకొల్పాయి. ప్రతిష్టాత్మక యు.వి. క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం మ్యూజిక్ ప్రమోషన్స్ ని మేకర్స్ ప్రారంభించారు. హనుమాన్ జయంతి శుభ సందర్భంగా, మేకర్స్ ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ రామ రామ ను రిలీజ్ చేశారు. ఇది హనుమంతునికి శ్రీరాముడి పట్ల ఉన్న అచంచలమైన ప్రేమ, భక్తిని అందంగా చూపించే ఘన నివాళి. ఈ పాట సోల్ ఫుల్ ఫీమేల్ వాయిస్ తో ప్రారంభమవుతుంది. మెగాస్టార్ చిరంజీవి పవర్ ఫుల్ వాయిస్ “జై శ్రీ రామ్” అనే నినాదాన్ని ప్రతిధ్వనిస్తుంది. శ్రీరాముడు, సీతా కళ్యాణం వేడుకల నేపథ్యంలో సాంగ్ విజువల్ ఫీస్ట్ లా వుంది. హృదయాన్ని హత్తుకునే క్షణంలో హీరో పవిత్ర ఉత్సవానికి శ్రీ హనుమంతునిని ఆహ్వానిస్తాడు. ఈ పాటలో భావోద్వేగం, భక్తిశ్రద్ధను మరింతగా పెంచుతుంది. మొత్తం పాట ఓ గ్రాండ్ సెటప్ లో చిత్రీకరించారు. ఇది ఆధ్యాత్మిక సంప్రదాయాల సారాన్ని అద్భుతంగా చూపించింది.

## ‘విశ్వంభర’ భక్తితో నిండిన ఫస్ట్ సింగిల్

## పవన్ కళ్యాణ్ తెరంగేట్రం చేస్తున్న ‘పురుష’



కామెడీ ప్రధానంగా వచ్చే చిత్రాలకు ప్రస్తుతం ఆదరణ ఎక్కువగా ఉంటోంది. లాజిక్స్ లేకపోయినా కామెడీ వర్కౌట్ అయితే చాలు బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలు నమోదు చేస్తున్నాయి. ఇక ఇలాంటి పూర్తి అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ‘పురుష:’ అనే చిత్రం రాబోతోంది. బ్రహ్మచారి భర్త కావాలని నిర్ణయించుకున్న తరువాత జీవితం యుద్ధభూమిగా మారుతుంది అనే లైన్స్‌తో సినిమాపై ఆసక్తి పెంచేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు జరిగాయి. బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం.1గా బత్తుల కోటేశ్వరరావు నిర్మాతగా పవన్ కళ్యాణ్ తెరంగేట్రం చేస్తున్నారు. విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఈ మూవీని ఘనంగా ప్రారంభించారు. ఈ చిత్ర ప్రారంభ ముహూర్తానికి వడ్డవల్లి వెంకటేశ్వర రావు(బుల్లబ్బాయ్) క్లాప్ కొట్టగా, బేబీ ఏముల ధరణి కెమెరా స్విచ్ ఆన్ చేశారు.మళ్లీ రావా , జెర్సీ, మసుధ చిత్రాలకు సహాయ దర్శకుడిగా పనిచేసిన వీరు ఉలవలను ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు.



## డ్రీమ్‌గర్ల్‌తో మంచి ఫాలోయింగ్

ఎన్ని హిట్లున్నా, ఎంత టాలెంట్ ఉన్నప్పటికీ అన్నిసార్లు అనుకున్నట్టు ఛాన్సులు రావు. ఓ హిట్ సినిమాలో నటించామని ఆ సినిమాకు సీక్వెల్ గా వస్తున్న సినిమాల్లో కూడా తమని తీసుకోవాలని రూలేం లేదు. దానికి తోడు ఈ రోజుల్లో మొదటి భాగంలో ఒకరు నటిస్తే సెకండ్ పార్ట్ లో మరొకరిని తీసుకోవడం ఫ్యాషనైపోయింది. చాలా మంది ఇదే రూల్ ను ఫాలో అవుతున్నారు. ఈ విషయంలో నటి నుష్రత్ బరూచా ఇబ్బంది పడినట్టు తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. ఆయుష్మాన్ ఖురానా, నుష్రత్ బరూచా కలిసి నటించిన డ్రీమ్ గర్ల్ సినిమా మంచి హిట్ అయిన విషయం తెలిసిందే. డ్రీమ్ గర్ల్ సినిమాతోనే నుష్రత్ కు మంచి ఫాలోయింగ్ ఏర్పడడింది. ఈ సినిమాకు సీక్వెల్ గా రూపొందిన డ్రీమ్ గర్ల్2 లో హీరోయిన్ గా తనకు బదులు అనన్యా పాండేను తీసుకోవడంపై అమ్మడు అసహనం వ్యక్తం చేసింది. టీమ్ నిర్ణయాన్ని తప్పుబడుతూ నుష్రత్ ఆ ఇంటర్వ్యూలో మాట్లాడింది. డ్రీమ్ గర్ల్2 టీమ్ తీసుకున్న డెసిషన్ తననెంతగానో బాధించిందని, ఫస్ట్ పార్ట్ లో నటించిన వారంతా సెకండ్ పార్ట్ లో కూడా నటించారని, కేవలం తనను మాత్రమే చిత్ర యూనిట్ పక్కన పెట్టిందని, తన ప్లేస్ లో వేరే హీరోయిన్ ను తీసుకున్నారని, ఆ విషయాన్ని అసలు డైజెస్ట్ చేసుకోలేకపోయానని నుష్రత్ బరూచా వెల్లడించింది. అయితే తనను తీసుకోనందుకు టీమ్ తో తానేమీ ఫైట్ చేయలేదని కూడా నుష్రత్ ఈ సందర్భంగా క్లారిటీ ఇచ్చింది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144